# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.

## వాక్యము- ఆత్మ -రూపము (Word-Spirit-Form (part-2)

జాయిసీ మోరీస్ By Joyce Morris 22/10/2006

దేవుని మాటలు మీకు అవసరముగువాటి విషయమై సేవాతత్పరతతో పని చేస్తాయి. కావున నీవు కూర్చుని నీ అవసరతలు బయటకు తీయాలని దేవుడు కోరుచున్నాడు. ఎందుకంటే నీవు ఆకలిగొనినప్పుడు దానిని బయటకు తెలియచేయడం ఎంతో ప్రాముఖ్యము, నీకు ఆకలిగా లేనప్పుడు నీవు మాట్లాడకుండా కూర్చుంటావు.ఈ రోజు ఎంత వరకు దేవుని వాక్యమును ధ్యానం చేసుకుంటామో నాకు తెలియదు గాని దేవుని వాక్యమును బట్టి నాలో ఉన్న సంతోషాన్ని నేను మీకు తెలియచేయడానికి ఇష్టపడుచున్నాను. దేవుని వాక్యములోనికి వెళ్ళినప్పుడు దేవుడే ఎంతో లోతైన సంగతులు మనకు నేర్పించును. కొన్ని విషయాలను మనము ఇప్పటికే అనుభవించి చూసాము.దేవుని వాక్యములోనికి మనము వెళ్ళినప్పుడు, వేరు వేరు సమయాలలో వేరు వేరు అర్ధములను మనము గ్రహించగలము. ఇది ఎంతో ఉత్సాహపరచే విషయం.

ఒక ప్రత్యేక సమయంలో కొన్ని సంవత్సరముల క్రితము చెరసాలలోఉన్న వారికి పరిచర్య చేసస్తూ ఉన్నప్పుడు, దేవుని మాటలకు ఒక ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉన్నది మరియు మనము మాట్లాడే మాటలకు కూడా చాలా ప్రాముఖ్యత ఉన్నది అనే విషయాలను గూర్చి మాట్లాడియున్నాము. ఇది మీకు తెలియును. అయినను దేవుని వాక్యమునకు ఉన్న అత్యధిక ప్రాధాన్యతను గురించి మీరు తెలుసుకోబోతున్నారని నేను విశ్వసిస్తున్నాను అంతే కాకుండా ఆయన వాక్యము ను ఇంకా కొనసాగిస్తున్నప్పుడు ఈ రోజు ఆయన మన యెుద్దకు ఇంకనూ యేమి తీసుకురావాలని ఆశిస్తున్నాడో చూద్దాం. ఆయన మాట పలికినప్పుడు అది వస్తువుగా రూపము ధరించుకొనెను అనే విషయాన్ని గురించి గత వారము మాట్లాడుకొనియున్నాము.

దేవుడు మాట్లాడు ప్రతీది కూడా ఆయన వాక్యము అనియు మరియు అది పరిశుద్ధమైన దేవుని వాక్యము అని అర్థము చేసుకొనవలెను. లూకా 1:35లో చెప్పినట్లు దూత **"పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును. సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును. గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును"** దేవుడు ఆయన దూతతో మరియతో మాట్లాడమనగా, దూత చెప్పెను, "క్రీస్తు" "నీ గర్భమందు రూపము ధరించును "ఇది" పరిశుద్ధత అనబడును. ఎందుకనగా "అది" (దేవుని వాక్యము) (దేవుని స్వరూపమును ఇంకను ధరించలేదు) యోహాను 1:1 మరియు 14వ వచనం చెప్పినట్లు **"ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను... ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నుండెను..." "ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదు గాని మనుష్యపోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించుకొని"** (ఫిలిప్పీ 6:7) "ఇది" అను మాట అదృశ్యమైనదానికి రుజువును మరియు అదియే విశ్వాసమునై యున్నది. 'ఇది' అనగా **విశ్వాసము అనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది. (హెబ్రి 11:1)**

అనేక కాలముల తరబడి దేవుని వాక్యములో చెప్పబడిన సంగతులన్నియు నెరవేర్చబడుచునే యున్నవి. యెషయ 55:11లో దేవుడు చెప్పెను- **"అలాగే నా నోట నుండి వచ్చు వచనమును ఉండును. నిష్ఫలముగా నాయొద్దకు మరలక అది నాకు అనుకూలమైన దాని నెరవేర్చును. నేను పంపిన కార్యమును సఫలము చేయును"**.

నేను లోర్టన్ చెరసాలలో కొన్ని సంవత్సరముల క్రితము పరిచర్య చేయుచుండగా దేవుడు మాకు వివరించినదే మనగా, మేము వ్యతిరేక మాటలను వల్లించితే ఆ మాటలు వాతావరణములో కలిసి మరియొకరు మాట్లాడిన వ్యతిరేకమాటలను

బలపరచును. ఒకవేళ నాకు ఎక్కువ కోపం ఉంటే నా ప్రపంచాత్మక / లోకానుసారమైన మనస్సు నుండి వచ్చునవి మాట్లాడుదును. అయితే దేవుని వాక్యము యాకోబు 1:19,20లో ఇలా చెప్పుచున్నది, **ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాట్లాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను. ఎందుకనగా నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు.** కావున మనలో నున్న కోపమునే బలపరచుచున్నాము. అప్పుడప్పుడు మనము మాట్లాడుటకు వేగిరపడుదుము. కోపించుట జరగవచ్చును. ఒకవేళ నాలో కోపమున్నట్లయితే కోపపడచునే యుందునని ప్రభువు నాకు చూపించారు. ఎందుకంటే ఆ తలంపు లేక ఆలోచనయేం మనలను దూరపరచుచున్నది. కోపముతో మాట్లాడిన మాట లేక ఒకనియెడల పలికిన తత్తరపాటు మాట ఒకరియొద్ద నుండి మరియొకరిని వేరుపరచును. దేవుడు నాకు తెలియపర్చినట్లు, వ్యతిరేకమాటలు లేదా పగతో మాట్లాడిన మాటలు నాకు బలమునిచ్చి నా మనస్సులో వాటిని పెంచుకొనుట వలన కోపము నాలో ఉంటుందని బయలుపరచి యున్నాడు. ఒకసారి వెనుకటి సమయమున ఆయన నీ మాటలే నీకు అప్పగించియున్నానని బయలుపరచియున్నాడు. అయితే ఈ దినములలో మన మాటలు ఇంకా ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకొనుచున్నవి అని అర్థము చేసుకొనవలెను. తండ్రి బోధించుచున్నట్లుగా మనము ఈలోకములో ఉన్నాము కాని ఈ లోకానికి సంబంధించిన వారము కాము. దేవుని రాజ్యములోనే వేర్వేరు సంభాషణలు చూచుచున్నాము.

దేవుని రాజ్యములో దేవుడు మాట్లాడునది లోకానికి వేరుగా నున్నది. దేవుడు చెప్పువాటికి వ్యత్యాసము కలదు. లోకములో ఉన్నాము కాని మనము లోకముతో ఉండకూడదు. ఈలోకములో సమస్తము వ్యతిరేకము. ఈలోకములో ఉన్నదంతయు అనుమానము, భయము, అసహ్యము, కోపము. ఈలోకములో కాలము చుట్టు సమస్తము తిరుగులాడుచున్నది.

కాని దేవుని రాజ్యములో (అది యేదేను తోటయై యున్నది) కాలము లేదు కావున కాలము జరుగుచునే యున్నది. కాలము మరియు నిత్యరాజ్యము రెండూ సమీపమగుచున్నవి. ఎప్పుడైతే దేవుడు సమాప్తము చేయునో, అప్పుడు ఈకాల రాజ్యము అనగా మానవుని మనస్సులోనున్న భూసంబంధమైన దానిని ఆయన దహించివేయును. భూమిపై ఆయన రాజ్యము స్థాపించును. ఆయన రాజ్యము అనగా నిత్యత్వము తప్ప మరేమియు కాదు. మీ కాలము జరుగుచునే యున్నది. ఎందుకనగా మీరు ప్రపంచముతో నుండక ప్రపంచములో నున్నారని అర్థము చేసుకొనుట మొదలుపెట్టుదురు.

దేవునికి కాలములు లేవని, మనము అర్థము చేసుకొనవలెను. ఆ కారణమును బట్టియే ఆయన వాగ్దానము త్వరలో మీయొద్దకు వచ్చునని చెప్పెను. ఆయనకు కాలము లేనందున "ఆయన వేగము" అనునది ఎపుడు జరుగునో తెలియకున్నది. ఎందుకంటే దేవుని వేగమునకు ఈలోకరాజ్యములకు వ్యత్యాసము కలదు. ఆయన నీలో కార్యమును జరిగించుటకు ఆయన మాట్లాడునది విశ్వాసముతో నీవు అర్థము చేసుకోగలగాలి. రోమా 4:21-25లో అబ్రహాము మరియు మనలను గూర్చి ఇలా చెప్పబడినది, **"…. ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలమునొందెను. అందుచేత అది అతనికి నీతిగా ఎంచబడెను. అది అతనికి నీతిగా ఎంచబడెనని అతని నిమిత్తము మాత్రమే కాదుగాని, మన ప్రభువైన యేసును మృతులలో నుండి తీసినవానియందు విశ్వాసముంచిన మనకును ఎంచబడునని మన నిమిత్తము కూడా వ్రాయబడెను.**

దేవుడు మనతో ఏ వాగ్ధానముచేసినా కూడా దానిలో ఓర్పు మరియు కనిపెట్టుట అనేవి ప్రాముఖ్యముగా ఉండును. కాని దేవుడు అది జరిగిపోయినట్లుగా చూస్తాడు. అటువంటి విశ్వాసము మనలో పనిచేయవలెనని దేవుడు చూచుచున్నాడు. కాని చాలాసార్లు మనము లోకమువైపుకు తిరుగుచున్నాము. మనము చూచుచున్నట్టియు, వినునట్టియు, మనము అనుభూతి చెందినట్టియు ఎరుగుదుము. మాటలు చాలా ప్రాముఖ్యమైనవి. కాని విచారకరమైన విషయము యేమిటి అంటే దేవుడు చెప్పినవాటిని నమ్ముటకు మనకు చాలాకాలము పట్టును.

"అచ్చట పశువులు కలుగునుగాక" అని దేవుడు పలుకగా వెనువెంటనే ఆయన మాటను బట్టి అలాగు జరుగట చూడగా

నాకు ఎంతో ఆశ్చర్యము కలుగుచున్నది. ఆదికాండము 1:24,25లో చెప్పబడినట్లు **దేవుడు వాటిని వాటివాటి జాతిప్రకారము జీవముగలవాటిని, అనగా వాటివాటి జాతిప్రకామ పశువులను, పురుగులను, అడవి జంతువులను భూమి పుట్టించుగాకనియు పలికెను. ఆ ప్రకారమాయెను. దేవుడు ఆయా జాతుల ప్రకారము నేలను ప్రాకు ప్రతిపురుగునను చేసెను. అది మంచిదని దేవుడు చూచెను. వీటిని దేవుడు సృష్టించకుండా ఏదియు ముందెన్నడు పుట్టలేదు. ఆయన మాట్లాడినదంతయు జరిగెను. మరియు అది మంచిదని దేవుడు చూచెను.** దేవుడు మాట్లాడిన మాట ఉనికిలోనికి వచ్చేంతవరకు వీటిలో ఏదియు కూడా స్వరూపమును ధరించుకొనలేదు. ఆదికాండము 1: 31 **దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది చాలా మంచిదిగా నుండెను.** ఎందుకనగా వాటితో ఆయనకు సంబంధము ఉండినది. నరుని స్వరూపము ఆయన స్వరూపము వలె నుండునట్లు ఆయన సృజించెను. దేవుడు సృష్టించిన నరునికి ఆయన ఆత్మ ఊపిరిగావించెను. కావున దేవుని సృష్టిలో తేబడిన ప్రతీఒక్కటి ఆత్మ ద్వారా చేయబడి స్వరూపమును ధరించుకొనెను. మరియు అది వచ్చుటకు కాలము అమర్చబడి , స్వరూపమును ధరించుకొనెను.

హెబ్రీ 11:3 లో ఉన్న వాక్యమును నీవు చాలాసార్లు వినియుండవచ్చు, చదివియుండవచ్చును. కాని ఈ దినము ఇంకా ఎక్కువ నేర్చుకొనవలెను. ఎందుకంటే దానిని సాధించవలెను. ఇది దేవుని కుమారులను ఆయన స్థానములో పంపించుటకు కారణమగును. ఇది దేవుని ఆశయాలను సాధించగలదగును. ఎందుకంటే ఆయన మాట్లాడునది జరుగును. అది జరుగవలెను కావున ఆ ప్రకారమాయెను.

హెబ్రీ 11:3 చెప్పినట్లు **''విశ్వాస మనునది నిరీక్షింపబడువాటియొుక్క నిజస్వరూపము...''** స్వరూపము అనగా నిశ్చయత మరియు విశ్వాసమనగా నమ్మకము. నీ జీవితములో ఏమైన సమస్యలు, కష్టములు వచ్చినపుడు లేక నీ శరీరము అస్వస్థతకు గురైన కాలమందు, లేదా మీ ఆర్థిక ఇబ్బందుల నుండి మార్పు కలుగుటకు వీటన్నిటిని తీర్చుట కొరకు అవసరమైన కార్యాన్ని దేవుడు సిలువలో చేసియున్నాడు అని నీవు గ్రహించగలగాలి. ఆయన సమస్తమును చేసియున్నాడు. అందువలననే యేసు అది సమాప్తమాయెనని చెప్పెను. ఆయన సిలువపై సమస్తము చేసియున్నాడు. ఇక ఏమాత్రము నీవు, నేను మరొక కార్యము చేయుటకు కనిపెట్టనవసరము లేదు. ఎందుకంటే ఆయన ఏమిచేయవలెనో దానంతటిని చేసి సమాప్తమాయెనని చెప్పెను.

అయితే ఇపుడు మనము ఆయన వాగ్ధానములను ఎట్లు తీసుకొనవలెను? నిజముగా విశ్వాసమే ప్రతిదానికి పునాదియైయున్నది. విశ్వాసమనునది మన స్థాపనకు పునాది. మరియు స్థానము. ప్రభువు ఎన్నో దినముల క్రితమే నాతో ఏమని చెప్పాడంటే ''విశ్వాము'' మరల (అప్పుడు మరియు ఇప్పుడు) స్కూల్‌లో మనము ప్రాథమిక పాఠములు నేర్చుకొని, కాలేజీలో చదివి ఎలా ఉత్తీర్ణులమగుదుమో అట్లే ఉన్నది. మనము ప్రాథమిక సంగతులు నేర్చుకొనకపోతే ఉత్తీర్ణులమగుట కష్టతరము. వాటిని నీవు ప్రారంభదశలోనే నేర్చుకొనవలెను. ఎందుకంటే వాటిమీద మిగిలిన విద్య ఆధారపడియున్నది. లేకపోతే నీకు బోధింపబడునవి నీకు అర్థము కావు. మరియు పరీక్షలలో నీవు ఏమిచేయవలెనో నీకు తెలియదు. ఆరంభములోనే ఆధారమైన సంగతులు నేర్చుకొనకపోతే, నీ పరీక్షలు ఉత్తీర్ణమగుట జరగదు. మరియు అంతము వరకు ఓపిక ఉండదు. నీవు మొదటి సంగతులు ప్రారంభములో నేర్చుకుంటే, నీవు పైవిద్యలో కాలేజీనందు ప్రతీమార్గమున జయింపగలవు.

దేవుని రాజ్యము విషయము కూడా అంతే. దానిలో ''విశ్వాసము'' అనునది ఆధారభూయిష్టమైన క్రియ. అదేమిటో నీకు తెలియవలెను. దేవుడే విశ్వాసమై యున్నాడు ఆయన దానిని కలిగియున్నాడు. విశ్వాసమే విజయము. ఆ విశ్వాసమే నమ్మకము. అయితే ఆ నమ్మకము మనకెల్లప్పుడు ఉండదు. ఎందుకావిధముగా ఉండదు? ఎందుకంటే అక్కడ చాలాభయంకరమైన కెరటములు ముంచివేయుటకు ప్రయత్నించును. ఈ కెరటములు ఆలోచనలు. ఇవి మానవుని మనస్సులోనికి (ప్రపంచములోనికి) ప్రవేశించును. మనము అనేక ఆలోచనలుగల మహాసముద్రములో నివసించుచున్నాము. యేసు చెప్పినట్లు మనము ఈలోకముతో కాక, లోకములో ఉన్నవారము. మనము మనచుట్టూ భయముతో కూడిన ఆలోచనలు, అంధకారము, అపనమ్మకత్వము

మరియు కృంగిపోవుటలో నివసించుచున్న ప్రపంచమిది. కాని మనము ఈలోకములో సగభాగము కాకూడదు. ఎందుకంటే మనము దేవుని రాజ్యములో నున్నాము. దాని కారణమును బట్టి ప్రభువులో విశ్రాంతి పొందవలెను. దేనిని గూర్చియు కలవరించకూడదు. ప్రభువు మన ప్రతి అవసరతను ఆత్మయందు ఆయనయందు నమ్మితే తీర్చివేయును. యేసు మత్తయి 6:25లో చెప్పినట్లు **''అందువలన నేను మీతో చెప్పునదేమనగా ఏమి తిందుమో, ఏమి త్రాగుదుమో అని మీ ప్రాణములను గూర్చియైనను చింతింవకుడి. ఆహారముకంటే ప్రాణమును, వస్త్రముకంటే దేహమును గొప్పవికావా?''**

అనేక సందర్భములలో వాక్యము మన అవసరతలన్నింటిలోను నడిపించుచున్నది. నీవు వెళ్ళు ప్రతి సుడిగాలిలో దేవుని వాక్యము నిన్ను నడిపించును. నీవు ముందుగానే జయించినావని అర్థము చేసుకొనవలెను. (ఇక్కడే మరి ఇప్పుడే) నీవు మరొక అద్దరికి వెళ్ళకముందే నీకు అంతము రాకముందే నీ యెదుటనే ఆరంభమందే జయమున్నది. దేవుడు ఆయన కుమారులను ఆయన కలిగియున్నటువంటి విశ్వాసము కలిగియుండవలసిన చోట్లకు ఆయన తీసుకొని వెళ్ళును. మరియు ఆత్మీయాభివృద్ధి పొందుచోట్లకు మరియు ఆయన మాటలే మాట్లాడుటకు ఆయన కుమారులను తీసుకొనివెళ్ళును. వారి జీవితాల్లో ప్రతి పరిస్థితిలోను ఆయన మాట్లాడునదే వారిచేత మాట్లాడింపచేయును. అంతేగాని ఈ శరీరాశగల కన్ను రుజువుపర్చినట్లు మాత్రము కాదు. **''విశ్వాసమనునది నిజస్వరూపము** (నిశ్చయత) **అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువు** (హెబ్రి 11:1) విశ్వాసము అనేది నిజస్వరూపము మరియు ఒకదానియొక్క రుజువునై యున్నది. దేవుడు నీకిచ్చిన ప్రతివాగ్దానము ఒక్కొక్కటిగా దానిని ప్రక్రియలోనికి తెచ్చునది నీవే.

అదృశ్యమైన దానిని నీవు సహజత్వములోనికి తీసుకురావాలంటే లేదా రుజువు చేయాలంటే, దేవుని వాక్యమును విని, దానిని నీ హృదయములోనికి పంపించుట వలన జరుగును. ఇక్కడ కొంతవరకు అబ్రహామును గూర్చి మాట్లాడుకొందము. ఎందుకంటే దేవుడు అబ్రహాము దగ్గరకు వచ్చి చెప్పెను. ''అబ్రహామా, నీవు కుమారుని పొందబోవుచున్నావు. అప్పుడు శారా వచ్చి అతనితో మాట్లాడెను. దేవుడు మనకు వాక్యమును ఇచ్చినపుడు స్త్రీకి సాదృశ్యమైనటువంటి మన మనస్సు ఎల్లప్పుడు పంచేంద్రియాల ద్వారా (చూచుట, అనుభూతి చెందుట, ఈ ప్రాపంచాత్మక మనస్సుతో ఆలోచించుట మొదలగు వాటి ద్వారా) చూచునట్లు చేయును. బహుశ శారా అబ్రహాముతో ఇలా చెప్పియుండును. "అవును అబ్రాహాము దీనిగూర్చి ఏదోఒకటి చేయవలెను. మనము కుమారుని పొందుటకు మనము ఏదోఒకటి చేయవలెను''. అయితే ఆది 16:2లో అబ్రహాము స్త్రీ వైపు ఆలకించుచున్నాడు. అక్కడే సమస్య ఆరంభమగును. మన మనస్సుకు సాదృశ్యముగా ఉన్న స్త్రీ మాట వినుము. దేవుడు ఓమాట పలికెను. కాని అబ్రహాము ఏమి చేసెను? దేవుని యందు నమ్మిక యుంచుట కంటే స్త్రీ మాట వినెను.

ఎన్నిసార్లు నీవు, నేను ఈవిధముగా చేసి యుండలేదు? దేవుని మాట వినక ఆయన వాగ్ధానము చేసినను, మనము ఏదో ఒకటి చేయుదుము. ఆయన మాటను బట్టి కాక నీ స్వంత ప్రయత్నము నీవు చేసినప్పుడు దేవుని మాట నెరవేర్చడానికి ఆలస్యము జరుగును, దానితో నీవు అలసిపోయి, కోపముతో సతమతమౌదువు. అపుడు వెంటనే నీవు అపనమ్మకము లేక అవిశ్వాసములో దిగిపోవుదువు.

దేవుడు నిజముగా అబ్రహాము యెడల పిచ్చివాడిలా ఆయెను. అయితే ఎందుకు దేవుడు అబ్రహాము యెడల ఆవిధముగా పిచ్చివాడలా ఆయెను? ఎందుకంటే దేవుడు చెప్పిన వాటిని అబ్రహాము నమ్మలేదు. అటు తరువాత కొన్ని సంవత్సరములు గడిచినప్పుడు దేవుడు మరల అబ్రహాము దగ్గరకు వచ్చి మరల అతనితో నేను నిన్ను అనేక జనములకు తండ్రిగా చేసియున్నాను. దేవుడు చెప్పిన ఈ మాటను నేను ఎంతో ఇష్టపడతాను. చాలా సంవత్సరాలు దేవుడు అబ్రహాముతో మాట్లాడలేదు. అబ్రహాముకు 99 సం॥ల వయస్సు వచ్చినప్పుడు మరల దేవుడు అబ్రహాముతో మాట్లాడెను. అయితే దేవుని మనస్సు మార్చబడలేదు. ఆయన అబ్రహాముతో ఇలా చెప్పియున్నాడు. దీనిని మరల తిరిగి చెప్పుచున్నాను. నా మనస్సును నేను మార్చుకొనలేదు అని చెప్పెను.

నీవు ఆదికాండము 17:17లో చదివితే ఇలా చెప్పబడుచున్నది. **అప్పుడు అబ్రహాము సాగిలపడి నవ్వి నూరేండ్ల వానికి సంతానము కలుగునా? తొంబదియేండ్ల శారా కనునా? అని మనస్సులో అనుకొనెను.** అబ్రహాముతో

చెప్పిన మాటలకు అపనమ్మకముతో నవ్వి ఇలా చెప్పెను. అయితే ఇది జరిగిన తరువాత అతనిలో గొప్ప మార్పు తేబడెను. అతడు 99 నుండి 100 సం॥లకు వెళ్ళబోవుచుండగా ఏదో జరిగెను. అసలు ఉద్దేశమేమిటంటే అబ్రహామును గూర్చి హెబ్రి 11వ వఅధ్యాయములోను, మరియు రోమా పత్రికలోను అబ్రహాము యొక్క అపనమ్మకమును గూర్చి ఏమీ చెప్పలేదు. దేవునివైపు చూచి నవ్వెనని చెప్పబడలేదు. దేవునివైపు చూచి అబ్రహాము నవ్వినాడు. అయితే దేవుడు కొత్తనిబంధనలో నవ్వుటను గూర్చి ఏమియు చెప్పలేదు. ఎందుకు? ఎందుకంటే అది జరిగిన తరువాత అబ్రహాములో ఏదో మార్పు జరిగెను. అబ్రహాము దేవుని వాక్యమును తీసుకొనుట ఆరంభించి విధేయతతో దేవుని వాక్యమును అనుసరించి యున్నాడు. అబ్రాము అబ్రాహాముగా అతని స్వభావములో మార్పు తేబడెను. తన్నుతాను అభివృద్ధి చేసుకొన్నట్లు చూడగలము. అబ్రహాము వాక్యము నందు ఎదిగినవాడై వాక్యముతో పనిచేయుటకు స్థిరపడినాడు. ఒక నిమిషములో హెబ్రి 11వ అధ్యాయము లోనికి వెళ్ళుదము. అయితే దేవుడు ఎందుకు అబ్రహామునుగూర్చి ఏమీ చెప్పలేదు? ఎందుకంటే ఆయన మర్చిపోయినాడు. ఆయన అబ్రహాము నవ్విన విషయాన్ని జ్ఞాపకమునకు తెచ్చుకొనలేదు.

మనము మన పాపములను క్షమించుమని దేవుని అడిగినప్పుడు ఏమి చేయును? మన పాపములను ప్రతి సమయమున క్షమించుమని అడిగితే ఆయన ఏమి చేయును? 1యోహాను 1:9 లో చెప్పినట్లు **మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేయును.** హెబ్రి 10:16,17లో **ఆ దినములైన తరువాత నేను వారితో చేయబోవు నిబంధన ఇదే. నా ధర్మవిధులను వారి హృదయము నందు ఉంచి వారి మనస్సుమీద వాటిని వ్రాయుదును అని చెప్పిన తరువాత వారి పాపములను, వారి అతిక్రమములను ఎన్నటికిని జ్ఞాపకము చేసుకొనను అని ప్రభువు చెప్పుచున్నాడు.** కీర్తన 103:12లో కూడా ఇలా చెప్పబడినది. **పడమటికి తూర్పెంత దూరమో ఆయన మన అతిక్రమములను మనకు అంత దూరపరచి యున్నాడు.** మనము ఎప్పుడైతే మన పాపమలను క్షమించుమని ప్రభువును అడుగుతామో అప్పుడాయన మనలను క్షమించి మరచిపోవును. మీరు కీర్తన 103లో ఇంకా ముందుకు చదవగలిగితే 17,18 వచనములు ఇలా చెప్పుచున్నవి. **ఆయన నిబంధనను గైకొనుచు ఆయన కట్టలను అనుసరించి నడుచుకొనువారిమీద యెహోవా యందు భయభక్తులుగలవారి మీద ఆయన కృప యుగయుగములు నిలుచును. ఆయన నీతి వారికి పిల్లపిల్ల తరముల నిలుచును.** అబ్రహాము ఒప్పుకొని దేవుని నమ్మెను. అతడు ఆయన ఆజ్ఞలను పాటించినందున అబ్రహాము పాపములు దేవుడు ఎన్నటికి జ్ఞాపకము చేసుకొనలేదు. యాకోబు 2:23లో చెప్పినట్లు **కాబట్టి అబ్రహాము దేవుని నమ్మెను. అది అతనికి నీతిగా ఎంచబడెను. మరియు అతనికి అబ్రహాముకు దేవుని స్నేహితుడని పేరు కలిగెను.**

ఒక వ్యక్తి యాజకుని దగ్గరకు వెళ్ళి తన పాపములను ఒప్పుకొనిన విషయము ఒక వ్యక్తి నాతో చెప్పెను. అతడు తన పాపపు ఒప్పుకోలు తరువాత ఆ యాజకుని ఈ విధముగా అడిగెను. యేసు నా పాపములన్నిటిని క్షమించిన యెడల ఆ క్షమించబడిన పాపములేమిటో నాకు చెప్పగలరా అని అడిగెను. ఆ వ్యక్తి యొక్క ప్రశ్నకు యాజకుడు ఇలా సమాధానమిచ్చెను. మంచిది, నీవు ఒక పని చేయవలెను. నీవు ఇంటికి వెళ్ళిన తరువాత వీటన్నిటిని యేసును అడుగుము. ఆయన చెప్పిన దానిని నీవు జాగ్రత్తగా ఆలకించుము. కావున ఆ మనుష్యుడు యాజకుడు చెప్పిన దానిని చేసి ఇంటికి వెళ్ళెను. అతనితో యేసు ఏమని చెప్పెనో నీకు తెలియునా. అతడు ఏమి చెప్పెనో నీవు ఆలోచించుము. నీ పాపములను నేను జ్ఞాపకము చేసుకొనను. వాటిని క్షమించి మరచిపోయాను. అది ఎంత అద్భుతము. శారా యెడల దేవుని ప్రేమ మరియు ఆయన దయ ఎంత ఎక్కువ అనే విషయాన్ని నీవు అర్థము చేసుకొనుట చాలా ప్రాముఖ్యము. ఎందుకంటే దేవుని క్షమాపణ మరచిపోవుటకే. దేనినైనను క్షమించుమని ఆయనను అడిగిన యెడల వేటిని క్షమించెనో అవి ఆయనకు జ్ఞాపకము ఉండదు. అది అద్భుతము కాదా!

మాటలు చాలా ప్రాముఖ్యము. మరియు దేవుడు రెండు విషయములు చెప్పుచున్నాడు. దేవుడు ఈలోకములో ఆయన బిడ్డల ద్వారానే మార్పు తీసుకొని

రాగలడు. మనము క్రీస్తు మనస్సును కలిగియున్నప్పుడు, మన ద్వారా ఆయన ఆలోచనలను ఈ సృష్టికి పంపించి ఆయన అనుకున్నదానిని నెరవేర్చును. యెషయ 2:3,4లో చెప్పినట్లు **ఆ కాలమున సీయోనులో నుండి ధర్మశాస్త్రము యెరూషలేములో నుండి యెహోవా వాక్కు బయలు వెళ్ళును. ఆయన మధ్యవర్తియై అన్యజనులకు న్యాయము తీర్చును. అనేక జనములకు తీర్పు తీర్చును.** దేవుడు యెషయ 55:11లో కూడ దేవుడు ఈ విధంగా చెప్పుచున్నాడు. నా నోట నుండి వచ్చు వచనము నిష్ఫలముగా నాయొద్దకు మరలక అది నాకు అనుకూలమైనదాని నెరవేర్చును. **సీయోనులో నుండి(నీవు మరియు నేను అనగా మనయొద్దనుండి) బయలు వెళ్ళే ప్రతి తీర్మానము ఆయన మాట్లాడిన మాటయే.** ఆయన మాట్లాడిన మాటయే ఆయన ఆశించిన సమయంలో ఒక **వస్తువుగా** రూపము ధరించుకొనును. దేవుడు ఏదైనా చేయాలనుకున్నప్పుడు దానిని ఆయన నోటితో పలికినప్పుడు అది రూపము ధరించినది. కాబట్టి నీవు కూడా నీ నోటితో ఆయన వాక్యమును మాట్లాడవలసి యున్నది.

దేవుడు 14 సం॥ల నుండి మమ్ములను, ఆయన చిత్తప్రకారము 7-11 స్టోర్‌లో ప్రజలకు పరిచర్య చేయుటకు పంపియున్నాడు. మేము ఎక్కువ కాలము అక్కడ ఉండలేదు గాని తరచూ వెళుతూ ఉండేవాళ్లము. దేవుడు ఎక్కడ అవసరత ఉందో, ఎక్కడ మార్పు అవసరమో అక్కడకు ఆయన బిడ్డలను నడిపించును. నీవు దేవుని సన్నిధియై యున్నావు కాబట్టి నీవు వెళ్ళు ప్రతిచోట మార్పు సంభవించును. నీవు దేవుని మాటయై యున్నావు.

దేవుడు నీద్వారా మాట్లాడుటకు నీవు అవకాశమిచ్చినట్లయితే ఏమి జరుగునో చూడుము. దేవుని మాటను నీలో నుండి బయటకు వెళ్ళుటకు నీవు అవకాశమిచ్చినప్పుడు , నీవు గ్రహించవలసిన విషయము యేమనగా అది అక్షరాలా దేవుని ఆత్మనుండి వచ్చినది అనే విషయాన్ని గ్రహించాలి. అది దేవుని ఆత్మ నుండి వచ్చును, దేవుని నోటనుండి వచ్చును. నీ ద్వారా పలుకబడిన దేవుని మాటయొక్క నెరవేర్పును నీవు ఆ సమయంలో చూడక పోవచ్చు కాని ఆయన సమయంలో అది రూపము ధరించుకొని ప్రత్యక్షపరచబడును.

హెబ్రి 11:3లో చెప్పబడినట్లు ప్రపంచములు (ఒకటి కంటే ఎక్కువ ప్రపంచములు) దేవుని వాక్యము వలన నిర్మాణమైనవి.... ఒకవేళ నీవు సోదరియైన జాయిన్‌గారు, మనకు ఒక ప్రపంచముకంటే ఎక్కువ ప్రపంచములు ఉన్నావా? అని అడుగవచ్చును. అవును, ఇక్కడ చెప్పబడిన మాటలయొక్క అర్థమేమిటంటే నోవహు కాలములో దేవుడు ఒక యుగాంతము జరిగినప్పుడు మరియొక యుగము ప్రారంభమాయెను. ఈ యుగములే ప్రపంచములు గా చెప్పవచ్చును. **ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు, అందును బట్టి దృశ్యమైనవి కనబడెడు పదార్థములచే నిర్మించబడలేదనియు విశ్వాసముచేత గ్రహించుచున్నాము.** అక్కడ చూచుచున్న ప్రపంచములన్నియు దేవుడు సృష్టించి, నిర్మాణము చేసియున్నాడని విశ్వసించాలి. ఆయన వాక్కు ఆయన నోటి నుండి బయలు వెడిలినది.

నీవు లోకానుసారమైన మనస్సును అనుసరించి, వ్యతిరేకముగా దానిని గురించి, దీనిని గురించి నీవు మాట్లాడినట్లయితే నీమాటలు వలన యేమాత్రమును ప్రయోజనము ఉండదు ఎందుకంటే నీనోట నుండి వచ్చిన వ్యతిరేకమైన మాటలు ఈలోకాను సారమైనవి . అవి భూమిమీద నిష్ఫలము. అవి తిరిగి నీ యొద్దకే వచ్చును. గలతీ 6:7లో చెప్పినట్లు **''మోసపోకుడి, దేవుడు వెక్కిరించబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును''.**

''సోదరీ జాయిస్, నీవు చెప్పిన దానిని బట్టి చూస్తే, ఇప్పుడు నేను అనుభవించుచున్న ఈ బాధలకు కారణం నా మాటలవల్లేనా? అని నీవు అడుగవచ్చును. అవును, నీ స్వంత మాటలను బట్టియే నీ జీవితంలో అగ్నిలాంటి సమస్యలను నీవు అనుభవిస్తున్నావు. కొన్ని సంబంధాలు సరిగాలేకపోవడానికి కారణం వారి మధ్య మాట్లాడబడిన మాటల యొక్క ఫలితమే. మనము మాట్లాడే మాటలే మనలను బాధింపచేయును. యేసు మత్తయి 12:36,37లో ఇలా చెప్పుచున్నాడు- **''నేను మీతో చెప్పునదేమనగా, మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతిమాటను గూర్చియు విమర్శదినమున లెక్క చెప్పవలసి యున్నది. నీ మాటలను బట్టియే నీతిమంతుడవని తీర్పు నొందుదువు. నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పు నొందుదువు''.** ఇక్కడ సమానముగా ఉండుటకు చెప్పబడిన

వాక్యము హెబ్రీ 12:9 **"...మన దేవుడు దహించు అగ్ని"** నీలో క్రీస్తుకు వ్యతిరేకముగా ఉన్నవాటిని నీకు చూపించుటకు నిన్ను అగ్నివైపుకు మళ్లించును అనగా శ్రమలలోనికి తీసుకువెళ్లి, దేవుని రాజ్యమునకు వ్యతిరేకముగా ఉన్న ప్రతిదానిని నీలో నుండి తీసివేయును. ఇదే విధానములో ప్రతి ఒక్కరు వెళ్లవలసి ఉంది.

యెషయా 46:10లో దేవుడు చెప్పినట్లు, **"ఆదినుండి నేనే కలుగబోవు వాటిని తెలియజేయుచున్నాను"** ఎందుకంటే దేవుడు అంతములో జరుగువాటి ఫలితములను చూచుచున్నాడు. మధ్యలో ఏమి జరగనైయున్నదని ఆయన చూడడు. ప్రజలు చూచి కంగారుపడునట్లు ఆయన చూడడు. ప్రజలు కృంగిపోయినట్లు ఆయన కృంగడు. ఎందుకంటే, ప్రతి ఒక్కరి యొక్క అంతము యొక్క ఫలితము ఆయనకు బాగుగా తెలియును. అంతము యొక్క ఫలితము ఆయన పథకము ప్రకారము ఆయనకు తెలియును. మరియు ఆరంభములో ఆయన ఏర్పాటుచేసిన విధానములన్నియు ఆయన సాధించియున్నాడు. దేవునికి క్రీస్తు సంఘము యొక్క అంతిమ ఫలితము తెలియును. క్రీస్తు సంఘము ఆయన మహిమను ధరించుకొనును. ప్రకటన 21 వ అధ్యాయమును చదువుము. ఇక్కడ ఆయన అంతమును గూర్చి తప్ప ఆదిని గూర్చి తెలుపుట లేదు. యెషయ 46:10లో దేవుడు చెప్పినట్లు **"నా ఆలోచన నిలుచుననియు, నా చిత్తమంతయు నెరవేర్చు కొనెదననియు చెప్పుకొనును. ఆది నుండి నేనే కలగబోవువాటిని తెలియజేయుచున్నాను. పూర్వకాలము నుండి నేనే ఇంకా జరగనివాటిని తెలియజేయుచున్నాను"** ఆయన ఆదిలోనికి వెళ్ళుచున్నాడు. **"... పూర్వకాలము నుండి నేను ఇంకా జరగనివాటిని తెలియజేయుచున్నాను. నా ఆలోచన నిలుచును" అని చెప్పెను.** ప్రతిది దేవుడు తన్నుతాను ఆలోచన చేసుకొని, ఆయన పలికినవాటికి, ఆయన ఆలోచనలకు ఏదియు అడ్డురాదు. అంధకార రాజ్యమైనదేదియు దానిని ఆపుచేయలేదు. ఎందుకంటే దేవుడు పలుకునవన్నియు నిలుచును. ఇది యెషయ 46:11 లో ఆయన ఇలా కొనసాగించుచున్నాడు, **"నేను చెప్పియున్నాను. దానిని నేను నెరవేర్చెదను. ఉద్దేశించియున్నాను సఫలపరచెదను".** మరొక మాటలో చెప్పాలంటే నీకు అవసరమగువాటినెల్లను ఆయన చేసియున్నాడు. కేవలము మనము దానిని నమ్ముట ద్వారా దానిని మనము పలుకవలెనని దేవుడు కనిపెట్టుచున్నాడు. అనగా గతవారము నేను మీతో మాట్లాడినట్లు దేవుని వాక్యము పవిత్రమైనది అది నాశనముకాని విత్తనమై యున్నది అది నీ మనస్సులోనికి, హృదయములోనికి చొచ్చుకొనిపోవును.

అది నీ మనస్సులోనికి పోయి దానిని గూర్చి ధ్యానించి , దానిని ఆలోచించుచూ దానిని గూర్చి మాట్లాడుచూ మరియు ఆవిధముగా అవసరమగునంతగా దానిని గూర్చి చెప్పినప్పుడు దేవుడు అది జరుగునట్లు చేయును. సమస్తము ఆయనయందు గుప్తములై యున్నవి. మనము నమ్మినట్లయితే, వెనుకాడక ముందుకు వెళ్ళవలెను. మనమాటలు దేవుడు జాగ్రత్తగా కనిపెట్టుచున్నాడు. నాశనముకాని విత్తనము అయినటువంటి దేవుని వాక్యము నాశనము కావలెనన్న విధముగా మనము మాట్లాడుదుము. అలా జరిగితే మన మాటలు నేలమీద పోసినట్లే. మనలను క్షమించునట్లు దేవుని అడిగితే మరల క్రొత్తజీవితాలను ఆయన ప్రసాదించును.

రోమా 4వ అధ్యాయములోనికి వెళ్ళి అబ్రహామును గూర్చి చూచెదము. దేవుడు అబ్రహామును క్షమించి మరిచిపోయెనని మనము చూడవలెను. ఎందుకంటే అబ్రహాము యొక్క అపనమ్మకమును గూర్చి లేక అనుమానమును గూర్చి ఏమీ చెప్పబడలేదు. దేవుడు అబ్రహాముతో ఆయన వాగ్ధానమును గురించి మాట్లాడినప్పుడు అబ్రహాము నవ్విన విషయమును గురించి ఆయన చెప్పలేదు. ఎందుకు? ఎందుకంటే దేవుడు అబ్రహామును క్షమించి అబ్రహాము తప్పిదమును జ్ఞాపకము చేసుకొనలేదు. దేవుడు అబ్రహాము యొక్క నమ్రతను గూర్చి మాత్రమే మాట్లాడెను. రోమా 4:17-22లో ఇలా చెప్పబడెను- **"తాను విశ్వసించిన దేవుని యెదుట అనగా మృతులను సజీవులుగా చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడునైన దేవుని యెదుట, అతడు మనందరికి తండ్రియైయున్నాడు. ఇందును గూర్చి నిన్ను అనేక జనములకు తండ్రిగా నియమించితిని అని వ్రాయబడియున్నది. నీ సంతానము ఇలాగుండునని చెప్పినదానిని బట్టి తాననేక జనములకు తండ్రియగునట్లు నిరీక్షణకు ఆధారములేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను. మరియు అతడు విశ్వాసమందు బలహీనుడుకాక,**

**రమారమి నూరేండ్ల వయస్సుగలవాడై యుండి, అప్పటికి తన శరీరము మృతతుల్యమైనట్టును, శారా గర్భమును మృతతున్యమైనట్టును ఆలోచించెనుగాని, అవిశ్వాసము వలన దేవుని వాగ్దానములను గూర్చి సందేహించక, దేవుని మహిమపర్చి, ఆయన వాగ్దానముచేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలమునొందెను. అందుచేత అది అతనికి నీతిగా ఎంచబడెను".**

రోమాపత్రిక 4వ అధ్యాయములో కేవలము అబ్రహాము క్షమాపణ పొంది మరియు విశ్వాసమును ఎంచుకొనిన తరువాత దేవుడుఅతని యొక్క స్థితిని మరియు దేవుడు అతనితో పలికిన పలుకులు గూర్చి వ్రాయించెను. అబ్రహాము యొక్క విశ్వాసము బలమైనది, అంతేకాని అపనమ్మకము కాదు, అందువలన అతడు... "ఆయన వాగ్దానముచేసినట్లు సంపూర్ణముగా వెళ్ళనని చెప్పెను''. ఈవిధముగా అబ్రహాము ఆయెను మరియు జయించెను. దీనిని బట్టియే దేవుడు అతనిని గూర్చి రోమా 4వ అధ్యాయములో వ్రాసియున్నాడు. గొప్ప సత్యము మరియు శుభవార్త ఏమిటంటే అపొస్తలుల గ్రంథము ఇంకను ముగించబడలేదు.

''అపొస్తలలు కార్యములు'' గ్రంథము అనగానేమి? దేవుడు, దేవుని యొక్క క్రియలకు సాదృశ్యముగా ఉన్న గ్రంథమే అపొస్తలుల కార్యములు. మనందరి జీవితాలలో దేవుని వాక్కు మరియు ఆయన అద్భుతములు ఇంకను జరుగుచునే యున్నవి. భూమియందంతట మీరు సాక్షులు. కావున మన మాటలు మరియు క్రియలు ఇతరులు చూచుచున్నారని జాగ్రత్త కలిగియుండవలెను. ఎందుకంటే ఈ ప్రపంచమంతటను మీరే సజీవమైన పత్రికలై యున్నారు.

హెబ్రీయులకు 11వ అధ్యాయమంతా ప్రసిద్ధిగాంచిన (మనము విశ్వాసమును పెంపొందించుకొను అధ్యాయములు) పత్రిక అనుట చాలా బాగుంటుంది. హెబ్రీ 11:39-40లో ఇలా వ్రాయబడెను- **"వీరందరు విశ్వాసము ద్వారా సాక్ష్యము పొందినవారైనను మనము లేకుండా సంపూర్ణులు కాకుండు నిమిత్తము, దేవుడు మనకొరకు మరి శ్రేష్టమైన దానిని ముందుగా సిద్ధపరచెను. గనుక మీరు వాగ్దాన ఫలము అనుభవింపలేదు.**

ఇపుడు ఇది నేను చెప్పవలసియున్నది ఎందుకంటే చాలామంది మనము చేయవలసినపనిని దేవుడు త్వరగా జరిగించకపోయినట్లయితే ఓర్పును కోల్పోయినవారై దేవుని ఉద్దేశ్యమును నెరవేర్చలేక పోవుదురు. అయితే దేవుడు మనలను ''కాలములను మించి'' యుండులాగున మిమ్ములను చేయాలని కోరుచున్నాడని మీకు ముందుగా చెప్పితిని. కావున ''కాలమును గూర్చి ఆలోచిస్తే ఆయన రాజ్యము శాశ్వతరాజ్యము. కావున ఆ రాజ్యములో కాలములు లేకుండా పాలన జరుగును. అయితే హెబ్రీ 11వ అధ్యాయము అసలు దేనిగూర్చి వ్రాయబడినదో ఆలోచించుము. కొందరు ముక్కలుగాను, కొందరు కాల్చివేసిన ట్లుగాను, కొందరు ఓడ బద్దలైనట్లుగాను, కొందరు రాళ్ళతో కొట్టబడిరి. ఆవిధముగా అనేక పరిస్థితులు ఎన్నయినా పేర్ల కావచ్చును. అయినా వారు వాగ్దానములు పొందలేదు. వారు ఇంకను వాగ్దానము కొరకు కనిపెట్టుచున్నారు. దానిని ఒక్క నిమిషము ఆలోచించుము. ఆ వాగ్దానములను వారు నమ్ముతూ చనిపోయిరి. కారణమేమిటంటే వారికి మరణభయము లేదు. ఎందుకంటే వారికి వాగ్దానము ఇవ్వబడెను. వారు అక్కడకు వెళ్లుటకు భయపడకూడదు. ఎందుకంటే వారు వారి రక్షకుని గూర్చి చనిపోవుటకు ఇష్టపడిరి. వారు భయమును వదిలి విశ్వాసమునందు నడిచిరి మరియు విశ్వాసము ద్వారా అనేక కార్యములు జరిగించిరి. అయితే వాగ్దానఫలమును పొందలేకపోయిరి. దేవుడెప్పుడునూ ఓర్పు కలిగియుండుము అని చెప్పుటకు ప్రయత్నము చేయుచున్నాడు.

ఎప్పుడైతే శ్రమ వచ్చినదో, ఆ శ్రమ నిన్ను ఒక దాని విషయములో సరిచేస్తున్నది. నిన్ను సంపూర్ణునిగా చేయుచున్నది. ఆ శ్రమను దేవుడు నీ జీవితములోనికి రప్పింపకపోతే నీవు సంపూర్ణుడవు కాలేవు. ఆ శ్రమ వలననే నీ ఓర్పు కనబడును. అయితే నీవు నమ్మకముతో గట్టిగా పట్టుకుంటే విశ్వాసముతో దేవుడు చెప్పినవాటినన్నిటిని మరియు నిశ్చయతతో నీకు అనుగ్రహించెదనన్నవి అన్నిటిని ఆయన జరిగించును. అంతము వరకు దేవుడు మనకు తెల్పుతూనే ఉన్నాడు. ఒకవేళ దేవుడు నీకు ఏదైనా వాగ్దానము చేస్తే దానిని పోనీయకుము. ఎందుకంటే యాకోబు 1:12లో ఆయన చెప్పెను. **శోధన సహించువాడు ధన్యుడు. అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానముచేసిన జీవకిరీటం పొందును.**

నేను మిమ్ములను రోమా 4:17 వద్దకు తీసుకొని వెళ్ళాలనుకుంటున్నాను. ఎందుకంటే కొన్నిటిని త్వరగా మీకు చూపించెదను. **తాను విశ్వసించిన దేవుని యెదుట అనగా మృతులను సజీవులుగా చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడైన దేవుని యెదుట అతడు మనందరికిని తండ్రియై యున్నాడు. ఇందునుగూర్చి నిన్ను అనేకజనములకు తండ్రిగా నియమించితిని అని వ్రాయబడియున్నది.** అందువలననే చాలామంది ప్రజలు మిమ్మల్ని పిచ్చివారుగా తలంచుదురు. లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడైన దేవుని యెదుట, ప్రతి సమయమున నా శరీరములో స్వస్థత కావాలనుకున్నపుడు ఆ వాక్యము ద్వారానే స్వస్థత పొందుచున్నాను. మనుష్యులు నాపై చేతులుంచుట ద్వారా కాదు, కాని దేవుని వాక్యము వలననే! ఎందుకు? ఎందుచేతననగా దేవుడు ఆ వాక్యమును ధ్యానించవలెనని కోరుచున్నాడు.

యెహోషువ 1:8లో దేవుడు చెప్పెను, **ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్త పడునట్లు దివారాత్రము దానిని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లచేసుకొని చక్కగా ప్రవర్తించెదవు.** దేవుడు యెషయ 59:21లో కూడా ఇలా చెప్పెను, **నేను వారితో చేయు నిబంధన ఇది. నీమీదనున్న నా ఆత్మయు నేను నీ నోట నుంచిన మాటలును నీ నోట నుండియు, నీ పిల్లల నోట నుండియు నీ పిల్లల పిల్లల నోట నుండియు ఈ కాలము మొదలుకొని ఎల్లప్పుడును తొలగిపోవు అని యెషయ సెలవిచ్చుచున్నాడు.** ఆయన ఎందుకిలా చెప్పుచున్నాడు. కీర్తన 63:5,6లో కూడా దావీదు ఇలా వ్రాసెను, **క్రొవ్వు మెదడు నాకు దొరికినట్లు నా ప్రాణము తృప్తిపడుచున్నది. ఉత్సహించు పెదవులతో నా నోరు నిన్ను గూర్చి గానము చేయుచున్నది. కాగా నా జీవితకాలమంతయు నేనిలాగున స్తుతించెదను. నీ నామమును బట్టి నా చేతులెత్తెదను.** రాత్రికాలమున దావీదు వాక్యమును ధ్యానించెను. కావున మీరు కూడా రాత్రి జామున ఆ విధముగా చేయవలెను. అనేకమైన సమస్యలు నీవనుకున్నట్లు జరగని కాలములో నీవు ప్రభువును అడుగుము. దేవా! దీనిగూర్చి నీవేమి చేయుదువు? దీనిగూర్చి నీవాక్యము ఏమి సెలవిచ్చుచున్నది. అప్పుడు నీతో మాట్లాడు వాక్యమును నీవు ధ్యానించుము.

అపుడు ఎవరైనా నీ దగ్గరకు వచ్చి నీవు ఎలావున్నావని అడిగితే నీవు వాక్యమును చెప్పుము. ఉదాహరణకు కొందరు ప్రజలు తమ శరీరములో పడు వేదనను గూర్చి తెలియచేయవచ్చును. మరియు వారు అడిగినప్పుడు నేను పడుచున్న బాధను అనుభూతిని వారితో పంచుకొందును. అయితే వారు నీవు ఎలాఉన్నావు? అని అడిగితే నేను బాగుగానే ఉన్నాను అని చెప్పుదును. అయితే సోదరి జాయిసీ, నీవు అలా చెబితే నీవు అబద్ధమాడుచున్నావు అని మీరు అనవచ్చును. దేవుని వాక్యము రోమా 8:28లో చెప్పునదేమనగా- **"...దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువడినవారికి సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము"** కావున నీ శరీరములో యేమి జరుగుచున్నను, యే పరిస్థితులలో జరుగుచున్నను నీవు దేవుని ప్రేమిస్తే సమస్తము సమకూడి నీకు మేలు కలుగును. దీని అర్ధము నీవు సత్యము చెప్పుట లేదని కాదు.

మనము చేయవలసిన దానిని ప్రభువు చెప్పుచున్నాడు. "పౌలువైపు చూడుము, ఆయన ఎన్ని శ్రమలు అనుభవించెను? 2కొరింధి 4:8-10లోనికి వెళితే పౌలు ఇలా చెప్పెను, ఎటుపోయినను శ్రమపడుచున్నను ఇరికింపబడువారము కాము, అపాయములో ఉన్నను కేవలము ఉపాయములేనివారము కాము, తరమబడుచున్నను దిక్కులేని వారము కాము, పడద్రోయబడినను నశించు వారము కాము. యేసు యొక్క జీవము మా శరీరమందు ప్రత్యక్షపరచుటకై యేసు యొక్క మరణానుభవమును శరీరమందు ఎల్లప్పుడును వహించుకొని పోవుచున్నాము. అతడు నిజము పలుకుచున్నాడు. ఎందుకంటే ప్రతిచోటను అతను శ్రమపడెను. కృంగిపోయెను మరియు కంగారు పడియున్నాడు. అతడు పడిన ప్రతి కష్టమును భరించుచున్నాడు. అతడు వాటి గూర్చి మాట్లాడుచున్నాడు. దేవుని వాక్యముతో ఆదరింపబడుచుండెడి వాడు. ఆ సమయంలో అతడు ఇలా చెప్పెను, "హింసింపబడితిమి గాని విడువబడలేదు. పడద్రోయబడితిమి కాని నశింపబడలేదు....." అతనికి ఎల్లప్పుడు కూడా ఆధారభరితమైన వాక్యము ఉండేది. అప్పుడు అతని పరిస్థితులలో మంచి జరుగుచుండెడిది. అప్పుడు అతడు తన మేలు కొరకు జరిగినవని ప్రకటించుచున్నాడు. నేను చెప్పినది నీకు అర్ధమగుచున్నదా?

ఒక భయంకరమైన జ్వరము లేక జలుబు మరియు దగ్గుతో బాధపడు చున్నట్లును గాలి పీల్చలేక బాధపడుచు న్నప్పుడు ఎవరైనా వచ్చి నీవు ఎలా ఉన్నావని అడిగితే జలుబుతో బాధపడు చున్నట్లున్నది అని చెప్పుదువా? లేదు నేను అలా చెప్పను. జ్వరమైనా, జలుబైనా నేను చెప్పాలి. కానినేను బాగానే ఉన్నాను అని చెప్పినట్లయితే అది అబద్ధమునకు దారి తీయుచున్నది. నేను ఏమి చెప్పుచున్నానో నీకు అర్థమగుచున్నదా? పౌలు ప్రకృతిపరంగా చెప్తుంటే అతడు తన పరిస్థితులను వివరించుచున్నాడు. అయితే క్రీస్తునందు అతడు మేలైనదానిని చూచి మనకు తెలుపుచున్నాడని గ్రహించవలెను.

18వ వచనంలో పౌలు ఇంకా ఇలా చెప్పుచున్నాడు. **క్షణమాత్రముండు మా చులకని శ్రమ మాకొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమభారమును కలుగజేయు చున్నది. యేలయనగా దృశ్యమైనవి అనిత్యములు. అదృశ్యమైనవి నిత్యములు.** దీనికంటే ముందు వచనంలో పౌలు చెప్పుచున్న క్షణమాత్రముండు చులకని శ్రమ.... చూడండి! నీవు పడుచున్న బాధంతయు క్షణమాత్రమే. ఈ ఒక్కదాని గూర్చి దేవునితో వాదించవలదని నాకు తెలియును. ఎందుకంటే అది నిజముగా అంత తక్కువ శ్రమయై ఉండును. బహుశ ఆ తక్కువ శ్రమ కొంతకాలముండునని నీవు అనుభూతి చెందుదువు. ఒకసారి నేను దేవునితో చెప్పాను, అది క్షణమాత్రముండు శ్రమ కాదు, ఆ కాలము 25 సంIIలు పట్టింది ప్రభువా అని చెప్పాను. అయినను ఆయన నాతో మాట్లాడి ఇలా చెప్పాడు, జాయిసీ, నా కాలము నీ కాలము వంటిది కాదు. ఆ కాలమందు నేను ఏమిచేసానంటే నీలో ఉన్న ఓర్పును పరీక్షించాను. నేను ఓర్పుతో నీలోపనిచేయుచున్నాను. నీ శత్రువులను ఎట్లు ఆశీర్వదించవలెనో నేను నీకు బోధించుచున్నాను. నీవు ఇతరులను ఎలా క్షమించవలెనో వాటిని నీకు బోధించుచున్నాను.

దేవుని యొద్ద నుండి నీకేదైనా కావాలంటే సరిగా అర్థము చేసుకోవాలి. ఫిలిప్పీ 3:13,14లో వ్రాసినట్లు **సోదరులారా! నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను. వెనుకున్నవి మరచి ముందున్నవాటికై వేగిరపడుచున్నాను. క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని వరిగులెత్తుచున్నాను.** నిన్న ఏమి జరిగినదో మరిచిపోయి ఆ ఉన్నతమైన దేవుని పిలుపు కొరకు క్రీస్తుయేసునందు గురియొద్దకే పరిగెత్తుచున్నాను. ఇక్కడ యేమి చెప్పబడుచున్నదో అర్థమగుచున్నదా? ముందున్న వాటికొరకు అనగా వారం క్రితం, ఒకనెల లేక కొన్ని సంవత్సరముల క్రితం ఏమి జరిగినదో దానిని మరచి అది అనగా దేవుని ఆత్మ ద్వారా బయలువెడలినదానిని నీకు విజయము మరియు జీవమును కలుగజేయు దేవుని నీవు గట్టిగా పట్టుకొనవలెను. నీకు జరిగినదానినంతటిని నీవు క్షమించి మరిచిపోవాలి .

దీనిని మీకు అర్థమగుటకు నా జీవితంలో జరిగిన చాలా ప్రాముఖ్యమైన ఉదాహరణ చెప్పాల నుకుంటున్నాను. నాకు కష్టము కలిగించిన ఒక వ్యక్తిని నేను క్షమించి , అతని మీద ప్రేమను చూపిస్తూ ఉన్నాను. అయినాసరే అతను నాకు కష్టము కలిగిస్తూనే ఉన్నాడు. ఒకరోజు నేను దేవునితో ఇలా చెప్పాను. దేవా ఇక అతనిని నా యొద్దనుండి వెళ్ళిపొమ్మని చెప్పేస్తాను.నేను అతనికి చెప్పేస్తే నరిపోతుందికదా? నేను అతనికి చెప్పగలనా? దయచేసి అతనికి చెప్పనివ్వండి అని ప్రభువు సహాయాన్ని కోరుకున్నాను. సరే, ఒకరోజు ఆ వ్యక్తి నా దగ్గరకు వచ్చాడు. ఒక విషయమును చెప్పాలనుకుంటున్నాను అని అతనితో చెప్పాను కాని చెప్పలేకపోతిని. ప్రతి నమయంలో ఒక మాట చెప్పాలని ప్రయత్నం చేసాను. వెంటనే ఆగిపోయి చెప్పలేకపోతిని. చివరగా నానోటి నుండి ఏమి వచ్చినదో నేనే నమ్మలేకపోతిని. నీవు నా యెడలచేసిన ప్రతి చెడును బట్టి నేను నీకు కృతజ్ఞతలు చెప్పుచున్నాను. నీకు కృతజ్ఞతలు ఎందుకనగా నాకు వ్యతిరేకముగా చేసిన దుష్టకార్యముల న్నిటిని దేవుడు నాకు మేలుకరముగా మార్చియున్నాడు. నా జీవితంలో మంచి జరుగుటకు నీవు ఒక సాధనమై యున్నావు అనే మాటలు నా నోటనుండి వచ్చినవి.

ఇప్పుడు చూడుము, **వెనుక ఉన్నవాటిని మరచి ముందున్న వాటి కొరకై వేగిరపడుచు క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని గురియొద్దకే పరిగెత్తుచున్నాను** అని పౌలు చెప్పుచున్నాడు. ఇప్పుడే దేవుడు ఆయన ప్రజలను వేగిరపడుటకు ఆశించు చున్నాడు. ఆయన కుమారులను వేగి రపెట్టుచున్నాడు. దేవుడు నిన్ను బలమైనవానిగా చేయడం కొరకు ఆశించు చున్నాడు. అప్పుడు **అపద్దినమందు వారిని**

**ఎదిరించుటకును, సమస్తము నెరవేర్చినవారై నిలువబడుటకు శక్తిమంతులగునట్లు ఆయన చేయును** (ఎఫెసి 6:13) అప్పుడు నీ జీవితములో ఏమి జరిగినా పరవాలేదు.

రోమా 4:19 లో అబ్రహామును గూర్చి చెప్పినట్లు **విశ్వాసమందు బలహీనులుకాక,** మీ జీవితములో ఎన్ని సార్లు విశ్వాసమందు బలహీనులుగా ఉండలేదు? కొన్నిసార్లు కష్టాలు బాధలు గుండా మీరు వెళుతున్నప్పుడు , ఆ క్షణాలు నీవు నమ్మలేనంత కష్టతరమైన విగా ఉండును. ఎందుకనగా ఏదైతే నీకు మంచిచేస్తుందని నమ్మి దాని మీద నీ మనస్సును కేంద్రీకరిస్తావో అది ఒక వస్తువు అయినా కావచ్చు లేదా ఒక వ్యక్తి అయినా కావచ్చు అది దేవుని నుండి నిన్ను దూరం చేస్తుంది. అది నిజమా? అయితే అబ్రహాము విషయములోనైతే అతడు విశ్వాసమునందు బలహీనుడు కాక శరీరము మృతతుల్యమైనప్పటికి చివరికి అబ్రహాము వెనుకకు ముందుకు విశ్వాసముతో నిలబడుట జరిగెను. ఎందుకనగా దేవుని వాక్యము యాకోబు 1:6-8లో ఈ విధముగా చెప్పుచున్నది. **అయితే అతడు ఏమాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను; సందేహించువాడు గాలిచేత రేపబడి ఎగిరిపడు సముద్ర తరంగమును పోలి యుండును. అట్టి మనుష్యుడు ద్విమనస్కుడై, తన సమస్త మార్గముల యందు అస్థిరుడు గనుక ప్రభువు వలన తనకేమైనను దొరుకునని తలంచరాదు.** మరొకమాటలో చెప్పాలంటే అపనమ్మికతో నడిచే వ్యక్తి దేవుని యొద్ద నుండి యేమియు పొందలేడు. ఇది చాలా లోతైన వ్యాఖ్యానము. ఎందుకంటే అబ్రహాము కూడా అపనమ్మికతో మరియు ద్విమన స్కుడై ఊగిసలాడినట్లు చూడగలము. దేవుడు చెప్పినవాటిని గూర్చి అబ్రహాము కూడా నవ్వియున్నాడు, అయితే దేవుడు దానిని జ్ఞాపకము చేసుకొనలేదు. ఆయన ఎందుకు జ్ఞాపకము చేసుకొనలేదు. ఎందుకంటే అబ్రహాము 99 మరియు 100 సంవత్సరాల కాలములోనే గొప్ప మార్పు జరిగెను. అతడు పశ్చాత్తాపడినందున అతని శరీరము మృతతుల్యమైనప్పటికి అతడు దేవుడు మాట్లాడిన వాక్యమునందు విశ్వాసముంచి యున్నాడు.

మరొక మాటలో చెప్పాలంటే అబ్రహాము శరీర ఆలోచనను మరియు పంచేంద్రియాలను అనుసరించి ఆలోచించుట మాని అసాధ్యమైనవాటిని సాధ్య పరచేటటువంటి దేవుని వాగ్ధానమును నమ్మెను. అబ్రహాము అతని కళ్ళను చూడకుండా దేవుని వాక్యము చూచుచున్నాడు. ఎప్పుడైతే అబ్రహాము ఈవిధముగా చేసియున్నాడో అతనికి కుమారుడు పుట్టియున్నాడు.

వాక్యము ఇలా చెప్పెను. **అతడు విశ్వాసమునందు బలహీనుడుకాక, రమారమి నూరేండ్ల వయస్సుగలవాడై యుండి, అప్పటికి తన శరీరము మృతతుల్యమైనట్లును, శారా గర్భమును మృతతుల్యమైనట్టును ఆలోచించెను గానిఅవిశ్వాసము వలన దేవుని వాగ్ధానమును గూర్చి సందేహింపక, దేవుని మహిమపరచి ఆయన వాగ్ధానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలమునొందెను.** అబ్రహాము ఈ సంగతులన్నిటిని మరచి వాటిని వెనుకకు నెట్టి ఈ విధంగా ఆలోచిస్తున్నాడు. నేను శారా సమస్యలను ఎట్టి పరిస్థితులలోను ఆలోచించాలనుకోవడం లేదు. ఆమెకు ఎంత వయస్సు అనేది కూడా నేను ఆలోచించను. అబ్రాహాము అవిశ్వాసము వలన దేవుని వాగ్ధానమును గూర్చి సందేహించలేదు. ఒకరోజు వారు దేవుని యొద్ద ఆనందించిరి. ఎందుకంటే వారు దేవుని నమ్మిరి.

దేవుడు నీకు వాగ్ధానము చేసినప్పుడు దాని నెరవేర్పు కొరకు నీవు ఎంతో విశ్వాసముతో ఎదురు చూస్తావు. అయితే ఆ కాలములోనే ప్రతిఒక్కటి ఆయన చెప్పినదానికి వ్యతిరేకముగా జరుగును. మొదటిలో మనము దేవుని వాగ్ధానమును గట్టిగా నమ్మెదము. అటుతరువాత అవును, ప్రభువా నీవు ఈ కార్యమును నెరవేరుస్తావు అని నమ్మి నిన్ను స్తుతిస్తున్నాను అని చెప్తావు. ప్రభువా, నీ వాగ్ధానము కొరకు మరియు ఇప్పుడే నీవు నన్ను స్వస్థపరచబో వుచున్నందుకు నీకు వందనములు అని చెప్పెదవు. కాని మరుసటిరోజు నీవు అనుకొన్నదానికి వ్యతిరేకమైన పరిస్థితిని నీవు ఎదుర్కొందువు తద్వారా నీవు కృంగిపోదువు, సందేహింతువు, ఎందుకంటే నీకు విశ్వాసమునందు బలములేదు. ప్రజలు నీవు మాట్లాడుచున్నప్పుడు నీ స్వరము విందురు. మరల నీయెడల జరుగుచున్న పరిస్థితులన్నిటిని గురించి నీవు మాట్లాడుట ప్రారంభించినపుడు ప్రజలు గమనింతురు. నేను చెప్పేది నీకు అర్థమగుచున్నదా?

మన అవసరతలు యేమైనప్పటికి, మన జీవితములో కావలసినవి దేవుని

యందు క్రీస్తు ద్వారా అనుగ్రహింపబడును. మరియు అనేక సంగతులు బయలుపరచబడి బాధాకరమైన సంగతులు, నొప్పించుకార్యములు మన జీవితములో జరుగును. వీటిలో కొన్ని పరిస్థితులు వ్యాధిని కూడా కలిగించును. నీవు ప్రభువు యొద్ద నుండి ఏమీ తీసుకొనకపోయినట్లయితే బహుషా నీవు క్షమించవలసిన వారిని ఎవరినో క్షమించలేదేమో. నీవు వారిని క్షమిస్తేనేగాని నీకు కావలసినది నీకు అనుగ్రహింపబడదు. అదే వాక్యము చెప్పినది. మార్కు 11:24-26 వరకు చదివితే యేసు చెప్పెను, **అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగువాటినెల్లను పొందియున్నామని నమ్ముడి. అప్పుడవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను. మీకు ఒకనిమీద విరోధమేమైనను కలిగియున్నయెడల మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి. అప్పుడు పరలోకమందున్న మీ తండ్రియు మీ పాపములను క్షమించును.**

నీవు ఎంత గొప్పవాడివో లేక ఎన్ని ఎక్కువసార్లు ఆయనను స్తుతింతువో లేక ఎన్నిసార్లు ఆయనను ప్రేమించుదువో అనే దానిని బట్టి దేవుడు న్యాయము చేయడు గాని, ఆయన వాక్కును పంపి ఈ సృష్టిని నిర్మించాడు అదే విధంగా ఆయన పంపిన వాక్కును ఆయన నెరవేర్చుటకు ఆయన ఆతృత కలిగియున్నాడు. ఫిలిప్పీ 1:6లో చెప్పినట్లు **మీలో ఈ సత్క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను.** ఆయన దానిని జరగించడానికి ఆశించుచున్నాడు. అయితే కొన్ని సార్లు అది జరుగుటకు కొంత సమయము పట్టును. ఆయన ఇంకా మనలో కొంత పనిని జరగించవలసి యున్నది. నిన్ను నీ క్లిష్టమైన పరిస్థితులనుండి బయటకు తీసుకుని రావడానికి ఇంకా కొంత సమయము ఉంది. ఆయన సమయములో ఆయన నిన్ను విడిపించును.

రోమా 4:20,21లో చెప్పినట్లు **అవిశ్వాసము వలన దేవుని వాగ్ధానమును గూర్చి సందేహింపక దేవుని మహిమపరిచి, ఆయన వాగ్ధానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలము నొందెను.** అబ్రహాము దేవుని స్తుతించెను. వాగ్ధానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలమునొందెను. అతడు సంపూర్ణముగా తన్నుతాను తన గర్వమును మరియు స్వార్థమును అంతా పోగొట్టుకొని అతడు ఇలా చెప్పెను. ఆహా! నేనింకా చేయవలసినది ఏమియు లేదు. దీనిని దేవుడు వాగ్ధానము చేసినాడు. అవునా? దేవుడా నీవే నెరవేర్చుచున్నావు. నేను ఇక్కడ ఏమాత్రము బ్రతిమాలుకొనను. దీనికొరకు నేనేమాత్రమును కేకలు వేయను. ఎందుకంటే నీవు నాకు వాగ్ధానమిచ్చితివి.

దీనిని విశ్వాసము ద్వారా తీసుకొనవలెనని మీకు తెలియునా? విశ్వాసము యొక్క ప్రాముఖ్యత చూపించుటకు తరచుగా అగ్నిలోను మరియు నీటలోను పడవేయు ఒక మనుష్యుని గూర్చి అనగా అపవిత్రాత్మ పట్టిన వ్యకిని గూర్చి మీకు జ్ఞాపకమున్నదా? ( మార్కు 9వ అధ్యాయములో చూడుము) కొన్నిసార్లు దేవా, ఫలానా విషయంలో నాకు సహాయం చెయ్యి అని నీవు దేవుని అడుగుతావు కాని అది ఇంకా నెరవేర్చబడక పోవచ్చు. అయితే దేవునికి నీ జీవితంలో మొదటి స్థానాన్ని ఇవ్వాలి. నీ మొదటి ప్రేమ దేవుడు కోరుకుంటాడు. మరియు ఆయన నీతో ప్రేమ బంధములో ఉండాలని ఆశించుచున్నాడు. ఆయన మనతో లోతైన బంధమును కలిగియుండాలని ఆశించుచున్నాడు. మార్కు 9:22 **అది వాని నాశనము చేయవలెనని తరచుగా అగ్నిలో, నీళ్ళలోను పడద్రోయును. ఏమైనను నీవలనైతే నామీద కనికరపడి మాకు సహాయము చేయుమనెను.** ఆ మనుష్యుడు చెప్పుచున్నాడు, ప్రభువా, ప్రభువా, మామీద కనికరపడుము. కొన్నిసార్లు మనము కూడా యేసుతో మాట్లాడుతూ ఇలా చెప్పుదుము. ఎంతకాలము? ఎంతకాలము? ప్రభువా! నీవు కనికరము గల యేసువని నేను అనుకున్నాను. నీవు ఎందుకు మామీద కనికరపడి ప్రార్థనను వినుటలేదు? ప్రభువా! నీవెప్పుడు ఈపని చేయుదువు అని ప్రశ్నించుదుము. ఆ మనుష్యుడు చెప్పినదానిని యేసు జరిగించుచున్నాడా? లేదా? ఆయన చేసినదేమో నీకు తెలియునా? ఆ మనుష్యుడు అన్నిటిని యేసు చేయాలని ఆయన మీద భారము పెట్టుచున్నాడని నీవు చూడగలుగుచున్నావా? అయితే యేసు చేసినది యేమిటి? భారమంతటిని ఆ మనుష్యునిపై వేయుచున్నాడు. 23వ వచనములో యేసు చెప్పెను, **నమ్ముట నీవలనైతే నమ్మువానికి సమస్తము సాధ్యమే అని అతనితో చెప్పెను.** మరొకమాటలో చెప్పాలంటే నీవు నమ్మినట్లయితే అది జరుగును. అప్పుడు

ఆ మనుష్యుడు ఏడ్చుచున్నాడు. 24వ వచనంలో వెంటనే ఆ చిన్నవాని తండ్రి **నమ్ముచున్నాను. నాకు అవనమ్మకముండకుండా నహాయము చేయుమని బిగ్గరగా చెప్పెను.** అతడు చెప్పునదేమనగా ప్రభువా, నమ్ముదును, నాకు అవనమ్మకముండకుండా సహాయము చేయుము. ప్రభువా! నేనెక్కడైతే అవిశ్వాసపు స్థితిలో ఉన్నానో దాని విషయములో నాకు సహాయము చేయుము. అనగా యే విషయంలో అనుమానము కలిగియున్నానో దాని విషయంలో నాకు నహాయము చేయుము. అటువంటి ప్రార్థన మనందరిదై యుండవలెను.

నమ్ముట నీకు కష్టమైనప్పుడు దేవుని సహాయమును నీవు కోరుకొనవలెను. యెహోషువా 1:7,8లో దేవుడు యెహోషువకు సెలవిచ్చిన ఆజ్ఞల్లాంటి వాక్యాలను జ్ఞాపకం చేసుకొనవలెను. **అయితే నీవు నిబ్బరము కలిగి జాగ్రత్తపడి బహుధైర్యము గానుండి నా సేవకుడైన మోషే నీకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమంతటి చొప్పున చేయవలెను. నీవు నడుచు ప్రతి మార్గమున చక్కగా ప్రవర్తించునట్లు నీవు దాని నుండి కుడికిగాని, ఎడమకుగాని తొలగకూడదు. ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లచేసికొని చక్కగా ప్రవర్తించెదవు.** యెహోషువా నీవు నీచేతులతో నీవు యేమి చేసినను నీవు వర్ధిల్లిదువు. అయితే ఇది జరుగుటకు నీవు మరొకటి చేయవలెను. నీనోటి నుండి నా వాక్యము పోకూడదు. మరియు నీవు దానిని దివారాత్రము ధ్యానించవలెను. ఎందుకంటే వాక్యమును ధ్యానించుట వలన నీవు వాక్యమువలె అగుదువు. దేవుడు యెహోషువాతో నీవు నా వాక్యమును రాత్రింబగళ్ళు ధ్యానించిన యెడల నీవు వర్ధిల్లుదువు. అయితే యెహోషువా 3000 మంది ఇశ్రాయేలీయులను హాయిని ఎదుర్కొనుటకు యెరికోకు పంపగా హాయి మనుష్యులు 36 మంది ఇశ్రాయేలీయులను చంపి మిగిలినవారిని తరిమిరి. యెహోషువ చేసిన దానిని బట్టి అలా జరగలేదు కాని ఒకే మనుష్యుడగుట వలన జరిగెను.

ఇప్పుడు నాజీవితంలో మరియు మీ జీవితములలో కూడా కొన్ని నమయములలో మన కుటుంబములలో మనము ఏదో విషయములో లేదా మన కుటుంబములో ఎవరో ఒకరు దేవునికి అవిధేయతగా ఉండుట వలన దేవుని పని జరుగుటకు ఆటంకముగా ఉండును. ఇశ్రాయేలు విషయములో వారు యుద్ధమునకు వెళ్ళి విజయమును కోల్పోయిరి. కావున యెహోషువా దేవుని అడుగుచున్నాడు. ఏమి జరుగుచున్నది ప్రభువా? నీవు మాకెందుకు విజయ మును ఇవ్వలేదు? అప్పుడు దేవుడు అతనితో చెప్పెను. మీ క్యాంపు లో పాపము ఉంది. ఒక వ్యక్తి ద్వారా అది నీ మీదికి వచ్చినది. శరీరమునకు ఎంత ప్రాముఖ్యత ఉందో నీవు చూడగలు గుచున్నావా? క్రీస్తు శరీరము అనగా సంఘమునకు ఎంత ప్రాముఖ్యత ఉందో నీవు చూడగలుగుచున్నావా? దీనిని నీవు అర్థం చేసుకోవడానికి చీకటి రాజ్యము ఇష్టపడదు. చీకటి రాజ్యము నీవు ఎల్లప్పుడు చెడును చేయునట్లు ప్రేరేపించును తద్వారా ఈ లోక రాజ్యములు బలపడును.

యేసు ఈ విషయమై అవగాహన కలిగియున్నాడు కాబట్టి ఆయన గురించి ఒక నిమిషము మాటాడాలని నేను అనుకొనుచున్నాను. దేవుడు ఎల్లప్పుడు యేసు ప్రభువు యొక్క సంపూర్ణత విషయమై ఆనందించే వాడు అని చెప్పడానికి నేను ఎంతో ఆనందిస్తున్నాను. ఆయన అనేక సహోదరులలో మొదటి కుమారుడు మరియు దేవుడు ఆయన యందుండెను కనుక ఆయన ఇమ్మానుయేలు అని పిలువబడెను. అనగా దేవుడు మనకు తోడు. వాక్యము శరీరధారియై మనమధ్య నివసించు చుండెను. మరియు ఆయన నీయందు ఉన్నాడు. యేసు చెప్పెను. **నేనే మార్గమును, నత్యమును మరియు జీవమును.** ఆయన చెప్పునదేమనగా నేను ఉదాహరణయై యున్నాను. నేనొక మాదిరియై యున్నాను. నన్ను వెంబడించుము. నేను చేయు కార్యములవంటి కార్యములు మీరును చేయండి. యేసు ఏమి చేసెనో ఊహించుము. ఆయన జ్వరముతో మాట్లాడినాడు. ఆయన ఆత్మలతో మాట్లాడినాడు. ఆయన అపవిత్రాత్మతో మాట్లాడినాడు. ఆయన అస్వస్థతతో మాట్లాడినాడు. ఎందుకు? ఎందుకంటే వీటన్నిటిని శాసించగలిగినటువంటి గొప్పవాడు ఆయన. నేను చెప్పేది మీరు వినగలుగుతున్నారా?ఈనాటి దినములలో సృష్టించుచున్న ఏ అణుబాంబుకంటే కూడా గొప్పవాడు ఆయన. ఆయన మీలో నివసించు చున్నాడు.

ఆరంభములో దేవుడు శూన్యములో నుండి సృష్టిని చేశాడు. ఎందుకు? ఎందుకంటే ఆయనకంటే ముందుగా ఏదియు లేదు. మరియు ఆయన

వాక్యమును సృష్టించియున్నాడు. ఆయన ఇప్పటికిని నీతోను, నాతోను మాట్లాడుట ద్వారా సృష్టించుచున్నాడు. ఆయన నిన్ను నన్ను క్రమశిక్షణలోనికి నడిపించుచున్నాడు. ఎందుకు? ఎందుకంటే మనము దేవుని రాజ్యములో ఉన్నాము. నీ ఉద్రేకతలు, నీ అనుభూతులు మరియు పంచేంద్రియాలను బట్టి కాక నీ జీవితములో ఆయన వాక్యము ద్వారా దేవుడు నీ జీవితమును తన ఆదీనములో ఉంచుకొని పరిమళించాలని ఆయన ఆశిస్తున్నాడు. ఈ అవగాహనలోనికి నీవు రావాలని ఆయన కోరుకుంటున్నాడు.

యేసు శిష్యులు అనేకులు ఆయనను వెంబడించిరి. అయితే అనేకమందిలో ఆయన 12మందిని మాత్రమే ఎన్నుకోవడం జరిగింది. మిగిలిన వారు ఆయనను విడిచివెళ్ళిరి. యోహాను 6:53-66లో చెప్పినదేమనగా కావున యేసు ఇట్లనెను. **మీరు మనుష్య కుమారుని శరీరము తిని ఆయన రక్తము త్రాగితేనేగాని మీలో మీరు జీవముగలవారు కారు. నా శరీరము తిని, నా రక్తము త్రాగువాడే నిత్యజీవము గలవాడు. అంత్యదినమున నేను వాని లేపుదును. నా శరీరము నిజమైన ఆహారమును, నా రక్తము నిజమైన పానమునై యున్నవి. నా శరీరము తిని, నా రక్తము త్రాగువాడు నాయందును నేను వానియందును నిలిచియున్నాము. జీవముగల తండ్రి నన్ను పంపెను గనుక నేను తండ్రి మూలముగా జీవించుచున్నట్లే నన్ను తినువాడు నా మూలముగా జీవించును. ఇది పరలోకము నుండి దిగివచ్చిన ఆహారము. పితరులు మన్నాను తినుయు చనిపోయినట్టు కాదు. ఈ ఆహారము తినువాడు ఎల్లప్పుడు జీవించునని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాననెను. ఆయన కపెర్నహూములో భోధించుచు సమాజమందిరములో ఈమాటలు చెప్పెను. ఆయన శిష్యులలో అనేకులు ఈ మాట విని ఇది కఠినమైన మాట. ఇది ఎవడు తినగలడని చెప్పుకొనిరి. యేసు తన శిష్యులు దీనిని గూర్చి సణుగుకొనుచున్నారని తనకు తానే ఎరిగి వారితో ఇట్లనెను. దీని వలన మీరు అభ్యంతరపడుచున్నారా? అలాగైతే మనుష్యకుమారుడు మునుపున్న చోటునకు మీరు ఎక్కుట చూచిన యెడల ఏమందురు? ఆత్మయే జీవింపచేయుచున్నది, ''శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు, జీవమునై యున్నవి గాని మీలో విశ్వసించనివారు కొందరున్నారని వారితో చెప్పెను. విశ్వసించనివారెవరో, తన్ను అప్పగింపబోవువాడెవడో మొదటి నుండి యేసునకు తెలియును. మరియు ఆయన తండ్రిచేత వానికి కృప అనుగ్రహింపబడకుంటే ఎవడును నాయొద్దకు రాలేడని యీ హేతువు నుబట్టి మీతో చెప్పితిని అనెను. అప్పటి నుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుకతీసి మరి ఎన్నడును ఆయనను వెంబడింపలేదు.** ఆయన చెప్పునదేమనగా "నీవు నా శరీరము తినిన యెడల శరీరము అంటే (ఆయన ఏదో బిస్కెట్ తినమని కాదుగాని, ఆత్మీయ అర్థముతో **ఆయనశరీరము అనగా వాక్యము. వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను".**

యేసు (మనకు) వారికి చెప్పునదేమనగా, నేను సాంప్రదాయ పద్ధతులను మరియు బబులోనును భుజించను. మానవ సంకల్పములగు పారంపర్యాచారముల నుండి మరియు పద్ధతుల నుండి బయటకు వచ్చిన నన్ను మీరు వెంబడించండి అని ఆయన శిష్యులతో చెప్పుచున్నాడు. మీరు నా వాక్యమును భుజించవలసినదిగా నేను కోరుచున్నాను. ఎందుకంటే నా వాక్యము జీవాహారము. అది దేవుని నుండి వచ్చినటువంటి అక్షయబీజము. ఏ వ్యక్తియు దానిని కలుషితము చేయలేడు. విశ్వాసము వినుట వలన కలుగును. **వినుట వలన విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును.** కాని నీవు వినిన తరువాత నీవు వాక్యమును భుజించవలెను మరియు దానిని నెమరు వేయవలెను. ఆవిధంగా చేయడం ద్వారా అది నీలో ఒక భాగమై ఉండును. అది నీ హృదయములోనికి దూసుకుపోవాలి. అచ్చట నుండి అది వెళ్ళి నీ మొత్తము శరీరమునకు జీవము నిచ్చును. ఆయన చెప్పెను. **ఎవరు నా శరీరమును తిని నా రక్తము త్రాగుదురో** ఆయన రక్తమును త్రాగుట అనగా క్రీస్తు పొందిన శ్రమలలో పాలు పొందుట. ఉరిమెడు కుమారులుగా చెప్పబడినటువంటి యాకోబు మరియు యోహానులకు కూడా యేసు ఈ విషయాన్ని చెప్పుచున్నాడు. మత్తయి 20:22లో ఆయన చెప్పినట్లు **మీరేమి అడుగుచున్నారో అది మీకు తెలియదు. నేను త్రాగబోవు గిన్నెలోనిది మీరు త్రాగగలరా?**

అలాగుననే ఆది 44:2లో యోసేపు తన గిన్నెను ఎవరికి ఇయ్యలేదు. **అతని గృహనిర్వాహకునితో ఇలా చెప్పెను,**

**కనిష్టుని గోనెమూతలో తన వెండిగిన్నెను అతని ధాన్యపురూకలను పెట్టమని చెప్పెను.** యోసేపు చెప్పినమాట చొప్పున అతడు చేసెను. ఎందుకు? ఎందుకంటే అతడు గిన్నె అనగానేమిటో అర్థము చేసుకొనెను. గిన్నె యోసేపు శ్రమలను గుర్తించును, అతడు పొందినవాటినన్నిటిని ఓర్చుకొని అతని జీవితములో సింహాసనమును అధిరోహించకముందు అనుభవించెను. ప్రజలు (యోసేపు స్వంత సోదరులు) అతనిని తృణీకరించిరి. ఎందుకంటే అతడు దేవుని యెడల విధేయత చూపియున్నాడు. దేవుడు యోసేపును సింహాసనముపై ఎక్కించి ఆయన ప్రజలను కష్టకాలములో పోషించుటకు అతనికి అక్షయ బీజము అయినటువంటి వాక్యము నిచ్చెను. ఆ గిన్నెను బెంజిమేనుకు ఇచ్చినందున ఆయన క్రీస్తు వలె చెప్పుచున్నాడు. నీవు నన్ను వెంబడించుదువా? నా అడుగుజాడలలో నీవు నడుచుచుందువా? నా నామము కొరకు నీవు హింసలను ఎదుర్కొందువా? నీవు నాకొరకు నా సత్యము కొరకు నిలువబడుదువా?

మత్తయి 19:28లో శిష్యులు అందరు వెంబడించుట మానివేసినప్పుడు ఇలా చెప్పుచున్నాడు, **ప్రపంచపునఃజన్మయందు మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనముమీద ఆశీనుడై యుండినప్పుడు తన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనములమీద ఆశీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములు వారికి తీర్పు తీర్పు తీర్చుదురు".**

నీ నోటనుండి వచ్చిన మాటలు దేవుని వాక్యములని నీవు గ్రహించి అర్థము చేసుకోవాలి. నీవు వాక్యమును వినుచుండిన యెడల మరియు వాక్యము మాట్లాడుచుండగా నీవు కూడా వాక్యమై యుందువు గదా! దీని అర్థమేమిటంటే వాక్యము శరీరములో గొప్ప మార్పు లేక రూపాంతరము చెందించును. వాక్యములో నడుచుచు మరియు వాక్యములో మాట్లాడుచూ నీవు ఉన్నప్పుడు నీ ఆలోచన వాక్యమే, మరియు ఆ వాక్యమునే నీవు మాట్లాడుదువు. ఎందుకంటే ఆయన మాటలు శరీరకమైనవి కావు. అవి ఆత్మయై యున్నవి మరియు అవి జీవమునై యున్నవి. యోహాను 6:63లో యేసు ఇలా చెప్పెను, **"ఆత్మయే జీవింపజేయుచున్నది. శరీరము నేత్రములు నిష్ప్రయోజనములు. నేను మీతో చెప్పుచున్న మాట ఆత్మయు, జీవమునై యున్నవి"** ఆయన తన శిష్యులతో చెప్పుచున్నాడు. యౌవనస్థులారా! నేను మీతో మాట్లాడిన మాటలు శరీరకమైనవి కావు మరియు అవి ప్రకృతిసంబంధమైనవి కావు. శరీరము దేనిని స్వతంత్రించుకొనదు. ఇప్పుడు నీనోటి నుండి వచ్చు ప్రతిమాట వ్యర్థము. అది నేలమీద పడును. కాని ఆత్మయు, మరియు ఆత్మ నుండి వచ్చినదయితే జీవమును ఉత్పత్తి చేయును. నీవు నా శరీరము తినియుంటేనే లేక రక్తము త్రాగునప్పుడే అనగా నీవు వాక్యమును తినిన యెడల దానిలో ఒక భాగమై యుందువు. అలాగుననే నీవు నన్ను వెంబడించి మరియు నా శ్రమలలో పాలివాడవై లేనియెడల నా జీవమును పొందలేవు కూడా. మత్తయి 7:13,14లో ఇలా చెప్పెను, **"ఇరుకు ద్వారమున ప్రవేశించుడి, నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునై యున్నది. దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును, ఆ దారి సంకుచితమునై యున్నది. దాని కనుగొనువారు కొందరే"** ఒక మార్గము ఈ ప్రపంచము యొక్క మార్గము. ఇది నాశనమునకు మరియు మరణమునకు నడిపించును. మరొక మార్గము దేవుని ఆత్మ యొక్క ఇరుకు మార్గము. ఈ మార్గము జీవమునకు నడిపించును. వాక్యము మార్గము, సత్యము మరియు జీవము.

మనము నిజముగా ఎక్కడ నివసించియున్నావో ఆ స్థానము గ్రహించి యుండవలెను. నీవు దేవుని రాజ్యములో నివసించుచున్నావా? మరియు నీ సంభాషణ దేవుని రాజ్యము గూర్చియేనా? లేక ఈ లోకమార్గములో నున్న జీవితములో నివసించుచున్నావా? మరియు ఈలోక సంభాషణ మాట్లాడుచున్నావా? దీని అర్థము ప్రపంచములో ఏమి జరుగుతుందో దేనిని తెలియక ఉండమని మా ఉద్దేశ్యము కాదు, అలా చెప్పుట లేదు. ఎందుకంటే అసలు సంగతి యొక్క విషయమేమిటంటే దేవుడు మన దేశము గూర్చి మన ప్రభుత్వము గూర్చి ప్రార్థన చేయుమని చెప్పున్నాడు. 1తిమోతి 2:1-4లో చెప్పినట్లు **"మనము సంపూర్ణ భక్తియు, మాన్యతయు కలిగి నెమ్మదిగాను, సుఖముగాను బ్రతుకు నిమిత్తము అన్నిటికంటే ముఖ్యముగా మనుష్యులందరి కొరకును, రోగుల కొరకును, అధికారులందరి కొరకును, విజ్ఞాపనలు, ప్రార్థనలను, యాచనలను, కృతజ్ఞతాస్తుతులను చేయవలెనని**

**హెచ్చరించుచున్నాను. ఇది మంచిదియు, మన రక్షకుడైన దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది. ఆయన మనుష్యులందరు రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము గలవారై యుండవలెనని ఇచ్ఛయించుచున్నాడు.** అది అత్యవసరము. ప్రార్ధన గొప్ప కార్యములు చేయును. దేశము కొరకు విజ్ఞాపన ప్రార్ధన చేయుట అత్యవసరము. క్రైస్తవులందరు వారి దుష్టమార్గముల నుండి మార్పు చెంది ప్రభువుకు విధేయతగా ఉంటే దేవుడు మరల కదిలింపబడి, నినెవెకు చేసినదానిని మన దేశముకొరకు చేయును.

అయితే యోహాను 12:49,50లో యేమి చెప్పుచున్నాడో సమీపముగా చూడవలెనని నేను మిమ్ములను కోరుచున్నాను. దీనిని నీవు చదివి మరియు ధ్యానించమని కోరుచున్నాను. **ఏలయనగా నాఅంతట నేనే మాటలాడ లేదు. నేను ఏమనవలెనో ఏమీ మాట్లాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రి నాకు ఆజ్ఞాపించియున్నాడు. మరియు ఆయన ఆజ్ఞ నిత్యజీవమని నేనెరుగుదును గనుక నేను చెప్పిన సంగతులను తండ్రి మీతో చెప్పిన ప్రకారము చెప్పుచున్నాననెను.** హెబ్రి 5:8లో చెప్పినదేమనగా **ఆయన, కుమారుడై యుండియు, తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను. మరియు ఆయన సంపూర్ణసిద్ధి పొందినవాడై మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధాన యాజకుడని దేవుని చేత పిలువబడి, తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను.** అయితే ఆయన ఎదుగుచున్నప్పుడు ఏ చిన్న తప్పు చేయలేదు. ఆయన ఏ చిన్నతప్పుచేసినట్లు వ్రాయబడలేదు. ఆయన ఎదిగినప్పుడు మరియు సంపూర్ణసిద్ధి కలిగినప్పుడు యేసు చెప్పుచున్న మాటలు - **నాయంతటనేనే మాట్లాడలేదు, నేను ఏమి మాట్లాడవలెనో నన్ను పంపిన తండ్రియే నాకు ఆజ్ఞాపించియున్నాడు.**

కాని నేను వాక్యమును గూర్చి చదివినప్పుడు యేసునకు అంత శక్తి ఎందుకు ఇవ్వబడెను అనే అంశముపై నాలో చాలా ఆశక్తి కలిగింది. మరియు ఆయన గొప్ప కార్యములు ఏవిధముగా చేసెను? కారణం ఏమిటంటే యేసు 30 సంవత్సరాలు వచ్చేనాటికి సంపూర్ణ పరిపక్వత చెందిన కారణంగా వాక్యమును ఆయన చిత్తమును బట్టిగాక వాక్యము ఆయన ఆలోచనను బట్టిగాక కేవలము తండ్రి చిత్తమును నెరవేర్చుటకే మరియు ఆయనను సంతోషపర్చుటకు మాత్రమే చేసియున్నాడు.

యోహాను 6:38లో యేసు ఈ విధంగా చెప్పెను. **నా ఇష్టమును నెరవేర్చుటకు నేను రాలేదు. నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకు పరలోకము నుండి దిగివచ్చితిని.** మనలో నాతో పాటుగా చాలా మంది ఈ విషయంలో చాలా పని జరిగించవలసి ఉంది. యేసు ఎందుకు అంత శక్తివంతమైన కార్యాలు చేయగలిగెను అని మనము ఆలోచించినట్లయితే, తండ్రికి విధేయత చూపించే విషయమై మరియు తండ్రితో ఏకీభవించే విషయంలో ఆయన సంపూర్ణ పరిపక్వతను కలిగియున్నాడు. తండ్రి చిత్తాన్ని నెరవేర్చడం, తద్వారా తండ్రిని సంతోషపెట్టడం అనే విషయాన్ని ప్రాముఖ్యమైనదిగా ఆయన ఎంచుకున్నాడు. కేవలం విధేయత చూపించడాన్ని బట్టే యేసుకు అంత శక్తి ఇవ్వబడలేదు గాని తండ్రి ఆయనను ఎంతగానో ప్రేమించియున్నాడు ఎందుకనగా ఆయన ఒక గొప్ప కార్యాన్ని చేయడానికి ఈ లోకానికి వచ్చియున్నాడు. యాకోబు 3:2లో చెప్పినట్లు **అనేక విషయములలో మనమందరము తప్పిపోవుచున్నాము. ఎవరైనను మాటయందు తప్పనియెడల, అట్టివాడు లోపము లేనివాడై తన సర్వశరీరమును స్వాధీనపర్చుకొన శక్తిగలవాడగును.** పరిపూర్ణవ్యక్తి అతని నాలుకను ఆధీనములో ఉంచుకొనును. అతడు మాట్లాడు పలుకుల వలన ఎవరికిని హాని చేయడు. అయితే యాకోబు 3:2లో యేసు ఎవరిని అభ్యంతర పరచలేదని దేవుడు మాట్లాడుచున్నాడు. ఇక్కడ నీ మాటలు క్రీస్తు మనసులో నుండి వచ్చిన మాటలు కానప్పుడు అవి ఇతరులను బాధపెట్టును, దేవుని రాజ్యమును బాధపెట్టును. దేవుని ఆత్మ చెప్పుచున్నవాటిని నీవు వినుచున్నావా? నీవు ఏదైనా ఒక విషయాన్ని ఇహలోక సంబంధమైన దృష్టితో చూచినప్పుడు ఇహలోక సంబంధమైన విధంగానే మాట్లాడతావు. కావున నీ జీవితములో ఏదైనా కావాలంటే తండ్రి చెప్పుమాటలను వాక్యములో గ్రహించి ఆ పరిస్థితులను బట్టి మాట్లాడవలెను. నీ జీవితంలో నీకు ఏదైనా దేవుడు వాక్యము ద్వారా యేమి చెప్పుచున్నాడో దానిని గురించి నీవు మాట్లాడవలెను. నేను చెప్పేది నీకు అర్ధమగుచున్నదా? దేవుడు ఆయన చేయాలనుకున్నదానిని గురించి మాట్లాడినప్పుడు అది రూపము

ధరించుకొని వస్తువుగా మారినది. ఆయన పంపిన వాక్కు నిష్ఫలముగా వెనకకు మరలదు. ఆయన కాలములో దానిని తనకిష్టమొచ్చిన విధానములో సృజించుకొనెను. నీ జీవితములో కూడా ప్రాపంచిక కంటితో నీవు చూచినప్పుడు దేవుని వాక్కు నీ జీవితములో నెరవేర్చబడదు. నీతో తండ్రి పలికిన మాటలనే నీవు మాట్లాడాలి. విశ్వాసము అనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి దృశ్యమైయున్నవనుటకు రుజువునై యున్నది.

నన్ను నేనే ఉదాహరణ చూచుకుంటే మీలో కొందరు సోదరి జాయిస్‌గారు మీరు ఎలా ఉన్నారని అడుగుతుంటారు. నాగూర్చి ఆలోచిస్తున్నందుకు మీకు వందనములు. కాని అలా అడుగుట మానివేయమని నేను చెప్తాను. ఎందుకంటే దానిగూర్చి మాట్లాడకూడదు. ఎందుకు? ఎందుకంటే నేను దేవుని గూర్చి పనిచేయుచున్నాను. నడవలేని చోటుకి నడుచుటకు నా శరీరములో గల ఐదు జ్ఞానేంద్రియములు ప్రకృతిస్వభావము స్థితిని చూడకుండా దానికంటే దేవుడు ఆయన వాక్యమును ఏవిధంగా పలుకునో అటువంటి శరీరముతో నేను చూడవలెను. ఎందుకు? దేవుడు వ్యక్తిగతముగా నాతో చెప్పిన ఆయన వాక్యమును బట్టి కాక ఇహలోక సంబంధమైన మనస్సుతో ఆలోచించి వైద్యుడు ఏమని చెప్పాడో దాని ప్రకారం నేను నడచుకున్నట్లయితే, నాకున్న నమ్మకాన్ని, నిరీక్షణను కోల్పోతాను అంతేకాదు అపనమ్మిక మరియు అనుమానము నాలో చోటుచేసుకుని దేవుడు నా జీవితంలో చేయాలనుకున్న దానికి నేనే అటంకముగా మిగిలిపోతాను. కావున నీవు అదృశ్యమైనవాటిని చూడాలి.

ఈవిధముగానే నేను కూడా స్వస్థత పొందుకున్నాను. నేను 30 సంవత్సరాల వయస్సులో ఉండగా క్యాన్సర్ వ్యాధికి గురైనప్పుడు, రెండు నెలల్లో చనిపోతాను అని డాక్టరు చెప్పారు. అయితే దేవుడు ఆయన వాక్యముద్వారా ఈ సంగతులు నాతో మాట్లాడినప్పుడు నేను విశ్వాసముతో నా వ్యాధిని దేవునికి అప్పగించాను. నేనెప్పుడైతే ఈవిధముగా చేసానో అప్పుడే నా క్యాన్సరు వ్యాధిని ఆయన బాగుచేసియున్నట్లు ఆయన నాతో చెప్పెను. అటుతరువాత ఏమి జరిగినదో ఆలోచించుము. నరకము తన బలమును కోల్పోయినది. వెనువెంటనే నా శరీరములో బాధ మొదలైంది. నేను ఊపిరి పీల్చలేకపోతిని. నేను దేవునితో చెప్పాను. దేవా ఏమి జరుగుచున్నది. నీవు నన్ను బాగుచేస్తానని చెప్పావు కదా అని ప్రశ్నించాను. మనము వాక్యమును అనుభవించేందుకు చూడము. వాక్యము అనుభవించలేకపోతే దానిని నీవు నమ్మలేవు. నేను ఏమి చెబుతున్నానో మీరు వింటున్నారా? స్వాభావికముగా వాక్యమును అనుభవించాలి మరియు దానిని చూడాలి. యోహాను 20:25లో అనుమానపు తోమాను గురించి చెప్పబడింది. **కనుక తక్కిన శిష్యులు-మేము ప్రభువును చూచితిమని అతనితో చెప్పగా అతడు నేను ఆయన చేతులలో మేకుల గుర్తును చూచి నా వ్రేలు ఆ మేకుల గుర్తులో పెట్టి నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనేగాని నమ్మలేనని వారితో చెప్పెను. నేను దానిని చూచితేనే గాని నేను నమ్మనే నమ్మను అని వారితో చెప్పెను.** కొన్నిసార్లు అలాగున చేయుచున్నాము. ఏది ఏమైనప్పటికి దేవుడు మనతో ఏమి చెప్పుచున్నాడంటే ఆయన వాక్యము ఎప్పుడు మారదు. నీకు ఏదైనా కావలంటే నీవు దానిని గురించి ఆలోచించకుము. యేసు సిలువలో నీ కొరకు యేమి చేసియున్నాడో దానిని గురించి ధ్యానించుము. యేసు సిలువపై నుండి సమాప్తమాయెను అని చెప్పెను. వాక్యమును క్షుణ్ణముగా అభ్యసించుము. మరియు దానిని నీలో నగభాగమై ఉండనిమ్ము. కేవలము నీవు యేసుచే స్వస్థపరచబడితిని, స్వస్థపరచబడితిని అని చెప్పడమే కాకుండా అది నీ ఆత్మలో నుండి రావాలి. యేసు నన్ను స్వస్థపరచెను అనే మాట నీ ఆత్మలో నుండి రాకపోయినట్లయితే అది నిష్ప్రయోజనము. దాని ద్వారా నీ శరీరానికి ఎలాంటి స్వస్థత చేకూరదు.

దేవుడు పశ్చాత్తాపపడుము అని నీతో మాట్లాడినప్పుడు నీవు పశ్చాత్తాప పడాలి. ఎందుకు అంటే దాని ద్వారా అక్కడ కార్యము జరుగుతుంది. ఈ దినాలలో క్రైస్తవులు చాలా సోమరితనంగా ఉంటున్నారు. దేవుడు వారిని పిలిచిన పిలుపుకు తగినట్లుగా వారు తమ బాధ్యతలను నెరవేర్చడం లేదు. మనమందరము దేవుడు మనకిచ్చిన బాధ్యతలను నెరవేర్చవలసిన వారమై ఉన్నాము. ఇది ఇలా కొనసాగించినట్లయితే దేవుడు మనలను పిలిచిన పిలుపు ఎంత ప్రాముఖ్యమైనదో వాక్యము ద్వారా చూడగలము. ద్వి.కా.30:14లో **నీవు దానిననుసరించుటకు ఆమాట నీకు బహు సమీపముగా నున్నది. నీ హృదయమున**

**నీనోట నున్నది.** దేవుని మాట నీనోటియందున్నది. రోమా 10వ అధ్యాయములో చూచినట్లయితే 9-10 వచనములలో ఇలా చెప్పబడినది. **అదేమనగా యేసుప్రభువని నీనోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షించబడుదువు. ఏలయనగా నీతికలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును. రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును.** యేసుప్రభువని నీ నోటితో ఒప్పుకొనిన యెడల నీవు రక్షింపబడుదువు. మరొక విషయము రక్షణను గూర్చి నీవు అర్ధము చేసుకోవాలంటే దీనిని ఒప్పుకొనిన యెడల అది స్థిరపరచడును. అయితే దానిని ఒప్పుకొనకపోతే నీవు స్థిరపరచబడలేవు లేక అంగీకరించబడలేవు. ఒప్పుకోలు లేదా పశ్చాత్తాపము అనేది తప్పనిసరిగా జరగవలెను.

మరియ వాక్యమును గర్భముగా ధరించెను. మొదటిలో ఆమె నమ్మలేదు, ఇలా చెప్పెను. ఇది ఎలా జరుగును? నేను ఏ మనుష్యుని ఎరుగనిదాననే. అయితే మరియ ఆ వాక్యమును విశ్వాసముతో పలికినపుడు అది తన జీవితములో పాలిభాగస్తురాలాయెను. ఆమె దానిని ఆత్మలో పొంది ఇలా చెప్పెను. నీ మాట చొప్పున జరుగుగాక! మరియు వెంటనే లేచి ఎలీసబెతు ఇంటికి వెళ్ళెను. ఎందకు? ఎందుకంటే ఆమె ఆ శుభవచనములు చెప్పవలెను. ఆమె దేవుని వాక్యమును నమ్మి దానిని తన నోటితో ఎలినబెతుకు తెలియచెప్పడానికి వెళ్లింది. ఎవరైనా గర్భము దాల్చినపుడు ఆమె గర్భము ధరించినది అని డాక్టరు ప్రకటించినపుడు అది అందరికి తెలియచేబడుతుంది. అందరు దానిని నమ్మతారు. దేవుని వాక్యము కూడా ఆ విధముగా పనిచేయును. దేవుని మాటను నీ హృదయంలో నమ్మాలి మరియు దానిని నోటితో ప్రకటించాలి. అప్పుడు నరకము బలహీన పరచబడుతుంది.

నేను 30వ సంవత్సరంలో ఉండగా దేవుడు నాతో మాట్లాడియున్నాడు. నేను నిన్ను స్వస్థపరచుదును అన్న నా మాటను నీవు పరిపూర్ణంగా నమ్మి, దానిని నీవు ఒప్పుకొనేంత వరకు ఎదురు చూస్తున్నాను. నీ మార్గములో ఈ బాధలు, నీ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉండునట్లు నేనే చేస్తున్నాను. నీ వ్యాధిని కలువరి సిలువకు అప్పగించినప్పుడు నేను నిన్ను స్వస్థపరుస్తాను అని ప్రభువు నాతో మాట్లాడెను. దేవుడు నా జీవితంలో చేసిన ఈ కార్యాన్ని నేను అనేక మంది ప్రజలకు తెలియచేస్తున్నాను. దేవుని స్వస్థత నాయందు స్థాపించబడి బయలుపర్చబడినది. రెండునెలల తరువాత వైద్యుల దగ్గరకు వెళ్ళగా క్యాన్సర్ వ్యాధి లేదని నిర్ధారించిరి.

రక్షణ అనగా ఏమిటో తెలియునా? పశ్చాత్తాపము రక్షణను కలుగజేయును అని దేవుడు చెప్పుచున్నాడు. కేవలం నీ ఆత్మను రక్షించడానికే క్రీస్తు సిలువ మీద చనిపోలేదు. నీ ఆత్మ, నీ మనస్సు మరియు నీ శరీరమును విమోచించుటకు ఆయన సిలువపై మరణించెను.రక్షణ అనగా విడుదల. నిన్ను, నన్ను శాపము నుండి విడిపించి పరలోక వారసులుగా చేయడం కొరకు ఆయన సిలువపై సమస్తమును సమాప్తము చేసెను. ఆ విమోచన కొరకు మనము ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయవలెను.

ఇస్సాకు మరియు యాకోబు ఏమి చేసెనో మీకు తెలియునా? (ఇది మీ పిల్లల కొరకు కూడా చేయవచ్చును) వారు వారి కుమారులకొరకు ఆశీర్వాదపు పలుకులు పలికి వారిని ఆశీర్వదించిరి. ఒకవేళ దేవుడు నీ పిల్లలను గురించి ఆయన వాక్కును పలికినట్లయితే నీవు దానిని వారి కొరకు మాట్లాడవలెను. నా పిల్లలలో ఒకడు ఈదినము ఇక్కడే ఉన్నాడు. వాడు ప్రభువుతో నడుచుచున్నారు. ఎందుకనగా ఈ నా కుమారుని గురించి దేవుడు నాకు మాట ఇచ్చియున్నాడు. దేవుడు చెప్పెను. నీ కుమారుడు నన్ను తన దేవుడుగా అంగీకరిస్తాడు. అయితే ఈ మధ్యలో అతను చేస్తున్న పనులను నీవు చూడవద్దు, అలా చేయకూడదు అని ఆపడానికి ప్రయత్నం చేయవద్దు కాని నేను నీ కుమారుని గురించి నీతో యేమి చెప్పియున్నానో దానినే నీ కుమారునితో చెప్పు. అది జరుగుతుంది.

మీకు తెలుసా?మన పిల్లలను గూర్చి వారి జీవితాలలో దేవుడు చేసిన కార్యాలను గురించి మనమందరము చాలా చాలా గర్వపడతాము. వారు ఏ వయస్సులో ఉన్నా వారిపై దేవుడు ఆయన వాక్యమును పలుకుచున్నాడు. మీకు పిల్లలు ఒకరుగాని లేక ఎక్కువ ఉన్నను, వారు యవ్వనదశకు చేరుదురు. ఈ వయస్సులో వారెట్టివారో వారికి తెలియదు. గనుక వారు తిరుగుబాటు చేయుదురు. అయితే వారి వ్యతిరేక ప్రవర్తన గురించి గద్దించడం మరియు దానిమీదే దృష్టి పెట్టడం మానివేసి వారి యెడల దేవుడు మీకు ఇచ్చిన వాక్యమును వారికి తెలియచేయాలి.

ఇతరులతో మీరు కలిగియున్న సంబంధమును కూడా అనగా భార్యా భర్తల సంబంధము విషయంలో దేవుడు సామెతలు 18:21 ద్వారా యేమి తెలియచేయుచున్నాడో నీవు జ్ఞాపకం చేసుకోవాలి. **"జీవమరణములు నాలుక వశము"** అని తెలియచేయబడినది. ఆయన చెప్పినదేమనగా జీవము మరియు మరణములపై నీకు అధికారము ఉన్నది. కాబట్టి నీ నోటి నుండి వచ్చిన మాట దేవుని ఆత్మ నుండి వచ్చినదై యుండకపోయినట్లయితే అది నీవు ఆలోచించిన ప్రకారము దేవుని వాక్యానికి వ్యతిరేకమైనదై, ప్రాపంచిక మనస్సు ద్వారా వచ్చినదై యుండును. దేవుని వాక్యానికి విరుద్ధంగా నీవు మాట్లాడే మాట మరణమును తెచ్చును.నీవు మాట్లాడిన ఆమాట ఒక పదార్థమై వాతావరణములో కలిసి అది శక్తికలిగినదై ఇతరులను బాధించును మరియు నీకు కూడా బాధను కలిగించును. ఇతరులతో నీకు ఉన్న సంబంధములో నీకు అవసరమైనది ఏమంటే ఎట్టి పరిస్థితుల్లోను ఇతరులను బాధపెట్టే విధంగా ఉన్నటువంటి వ్యతిరేక వచనములను మాట్లాడవద్దు, ఒకరియెడల ఒకరు అనుకూల వచనములను మాత్రమే మాట్లాడాలి. ఆ వ్యక్తి గూర్చి చెడ్డవాటిమీద దృష్టి పెట్టడం మాని, వారిని గూర్చి దేవుడు ఏమి చెప్పుచున్నాడో దానిమీద దృష్టి పెట్టాలి. ఒక వ్యక్తియొక్క చెడుపనులను గూర్చి నీవు పదే పదే మాట్లాడినపుడు అతనిని బలపరచడానికి బదులు అతనిని బలహీనునిగా చేస్తున్నావు అనే విషయాన్ని జ్ఞాపకం చేసుకో. కేవలము క్రీస్తుమనస్సు నుండి మరియు క్రీస్తు ఆత్మ నుండి వచ్చే మాటలనే మాట్లాడుము.

ఏది ఏమైనప్పటికిని నీవు దేవునియందు మార్పు చెందుతూ, దేవునిలో లోతైన ఆత్మీయ స్థితికి ఎదుగుతున్నట్లయితే, ఇతర వ్యక్తి ఆ విధంగా ఎదగలేకపోతున్నట్లయితే, ఆ వ్యక్తిని నీవు దేవుని కళ్లతో చూడగలగాలి అంతేకాక, ఆవ్యక్తి గురించి దేవుడు యేమి చెప్పియున్నాడో దానిని నీవు పలకగలగాలి. అప్పటికి ఆ వ్యక్తి మారకపోయినట్లయితే ఏదో ఒక విధానములో ఆయన వారిని తొలగించును. ఎందుకు? ఎందుకంటే నీవు మారుతూ దేవునియందు నడుస్తూ ఉన్నప్పుడు వారు నీ వలె నడవలేకపోయినట్లయితే వారు పనిచేయలేరు. దేవుడు మన జీవితములలో గరుకు కాగితము వలె పనిచేయడానికి కొందరిని ఉంచుతాడు మరియు కొందరిని తీసివేస్తాడు. ఎందుకంటే ఆయన మనలనుమార్చుచున్నాడు. మనలను మార్చుటకు ఈ సంబంధాలను ఉపయోగించుకొనును.

మరియొకసారి యేసు చెప్పిన వాక్యమును చూద్దాం. **యేలయనగా నాఅంతట నేనే మాట్లాడుట లేదు. నేను ఏమనవలెనో ఏమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకు ఆజ్ఞాపించియున్నాడు.** ప్రభువా! కొన్నిసార్లు అది చాలాకష్టము కదా అని నేను అన్నాను. కాని నేనేమి నేర్చుకున్నానో నీకు తెలియునా? ఉదయమున ఆయనతో సహవాసము కలిగియుండడం నేర్చుకున్నాను. ఆయనతో సమయము గడుపుట నేను నేర్చుకున్నాను. మీరు చేయవలసినది యేమిటంటే, మీ మాటలు ఎలా ఉంటున్నాయో జాగ్రత్తగా కనిపెట్టుకొని యుండుట కొరకు దేవుని అడగండి, అనగా నీవు చెడ్డమాటలాడినపుడు లేక నీవు అతిగా మాటలాడినపుడు దానిని నీవు అంతర్యమున బాధను అనుభవిస్తావు. నేను చెప్పునది మీకు అర్థమగుచున్నదా? ఆయన ఆజ్ఞను ఉల్లంఘించి ఆయన దు:ఖించడానికి కారకుడవయ్యావు కాబట్టి ఆ దు:ఖాన్ని నీవు కూడా అనుభూతి చెందుతావు. ''నా అంతట నేను మాట్లాడలేదు, తండ్రి నాకు చెప్పియున్నాడు'' అంటున్నాడు మన ప్రభువు. ప్రభువు చెప్పినట్లుగా కాకుండా నీ యంతట నీవు మాట్లాడినప్పుడు ఆ స్థితిని గురించి నీవు గ్రహించగలవు. అప్పుడు ప్రభువుని క్షమాపణ కోరుము. కొన్నిసార్లు మనము ప్రభువా నేను ఎక్కువ చెబుతున్నందున నన్ను క్షమించుము అని కూడా చెప్పవలసిన అవసరమున్నది.

యేసు ఎందుకు మితముగా మాట్లాడేవాడో నేను గ్రహించగలిగాను. ఆయనకు మాటలు మరియు నాలుక యొక్క శక్తి, దాని ప్రాముఖ్యత తెలియును. అందువలననే ఆయన ఈ విధంగా చెప్పెను. **మరియు ఆయన ఆజ్ఞలు నిత్యజీవమని నేనెరుగుదును. కనుక నేను చెప్పు సంగతులను తండ్రి నాతో చెప్పిన ప్రకారము చెప్పుచున్నాను.** మాటల ప్రాముఖ్యతను ఆయన యెరిగియుండెను,మరియు దేవుడు ఆయన మాట్లాడుమని చెప్పిన ప్రతి మాట ఎల్లప్పుడు ఆత్మ ద్వారా వచ్చినవై, నిత్యజీవము ఇచ్చునని ఆయనకు తెలియును.

మీలో కొందరు ప్రజలు వచ్చి ప్రశ్నలు అడుగుదురు. అయితే వినుటకు వేగిరపడువారును, మాట్లాడుటకు

నిదానించువారునై యుండి, వారు యేమి చెప్పుచున్నారో దానిని జాగ్రత్తగా విని, తరువాత దాని విషయమై దేవుడు యేమి మాట్లాడమని మీతో చెప్పుచున్నాడో దానిని మీరు వారిదగ్గర మాట్లాడాలి.

కొన్ని సంవత్సరముల క్రితము నేను హాస్పటల్‌కు వెళ్ళితిని. అక్కడ ఉండగా ఒక స్త్రీ చాలా భయాందోళనతో ఉన్నది. నేను ఆమెను చూచినపుడు ప్రభువు నాతో చెప్పెను. నీవు అక్కడకు వెళ్ళి ఆమెతో ఈ మాటలు పలుకుము. ఆమె చాలా పిచ్చిదానివలె ఉండి నావైపు అరచినది. మరునటి దినము కూడా ఆమెను చూచితిని. ఆమె పరిగెత్తుకుని నా దగ్గరకు వచ్చి క్షమాపణ కోరినది. ప్రభువు వాక్యమని నాకు తెలుసు అయినను దానిని ఆ సమయమున నేను వినలేదని ఆమె చెప్పినది. అయితే ఆమెతో మాట్లాడమని చెప్పిన దేవుని మాటలు ఆమెతో విధేయతతో చెప్పినందుకు కృతజ్ఞతలు తెలియ చేసుకుంది.

(ఇంకా కొనసాగింపబడును)